

# మనం

## కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల-పెద్దపల్లి-అసిఫాబాద్-మంచిర్యాల

గురువారం | 26 | జూన్ | 2025 | పేజీలు : 9


## ఆస్తిపన్ను చెల్లించడానికి జూన్ 30 వరకు అవకాశం




రామగుండం, జూన్ 25 (మనం న్యూస్): అపరాధ రుసుం లేకుండా 2025-26 ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్ను చెల్లించడానికి జూన్ 30 వరకు అవకాశం ఉందని ఒక ప్రకటనలో తెలిపారు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కమిషనర్ (ఎఫ్ఏసి) జె అరుణ శ్రీ. జూలై ఒకటి నుండి పన్ను మొత్తంపై నెలకు రెండు శాతం అపరాధ రుసుం విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఆకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే ఆస్తిపన్ను చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని ఆ ప్రకటనలో కోరారు.



# సమన్వయంతో... నగర అభివృద్ధి

- పారిశుధ్యానికి ప్రథమ ప్రాధాన్యత
- ఫైళ్ళ కదలికలో వేగం పెంచాలి
- అధికారుల్లో జవాబుదారీతనం ఉండాలి
- నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

- కరీంనగర్,మనంబ్యూరో

5 లో



4 లో

### పిల్లలందరూ తప్పనిసరిగా

# చదువుకునేలా చర్యలు

- బాలల సదనం నిర్వహణ పకడ్బందీగా చేయాలి
- గ్రామాల్లో ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాల పై అవగాహన కల్పించాలి
- అబార్షన్ కేసులను పూర్తి స్థాయిలో ట్రాక్ చేయాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-పెద్దపల్లి, మనంప్రతినిధి

# ఎమర్జెన్సీ... వ్యతిరేక దినం






- నల్ల బ్యాడ్జిలతో నిరసన ర్యాలీ
- ప్రజాస్వామ్యం, భావ ప్రకటన స్వేచ్ఛ ప్రాముఖ్యత
- రాజ్యాంగం కల్పించిన పౌరహక్కులు హరించివేయబడ్డాయి
- నోటీసులు లేకుండా ఇళ్లను కూల్చివేశారు
- బీజేపీ రాష్ట్ర నేతలు

-రాజన్నసిరిసిల్ల, మనంప్రతినిధి

2 లో

# జూలై 9నసార్వత్రిక సమ్మె లో పాల్గొనండి



**రామగిరి, జూన్ 25 (మనం న్యూస్):** బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చే కార్మిక వ్యతిరేక నయాలకు నిరసనగా దేశవ్యాప్తంగా జూలై 9న చేపట్టనున్న సార్వత్రిక సమ్మెలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పాల్గొనబోతున్నారని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎస్ సి సి డబ్ల్యూ యు -ఐఎఫ్టియు) రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఈ సందర్భంగా ఎస్ సి సి డబ్ల్యూ యు -ఐఎఫ్టియు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న ఆధ్వర్యంలో టి. శ్రీనివాస్ రావు (జీఎం, పర్చేస్) మరియు లక్ష్మీ నారాయణ (జీఎం, సెక్యూరిటీ) లకు కొత్తగూడెం లోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఏ. వెంకన్న మాట్లాడుతూ, 100 ఏళ్లుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కార్మిక కోడ్లుగా మార్చే కుట్రను బిజెపి ప్రభుత్వం చేస్తున్నది. దీంతో 8 గంటల పని పద్ధతికి బదులు 12 గంటల శ్రమ విధానం తేచి కార్మికులను బానిసలుగా మార్చాలని చూస్తోందన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ, సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులు కూడా జూలై 9వ సమ్మెలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిస్తున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి. బ్రహ్మానందం (స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్), ఎం.డి. రాశుద్దిన్ (రాష్ట్ర అధ్యక్షుడు), ఎన్. సంజీవ్ (కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి) పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ వ్యతిరేక దినం

**రాజన్న సిరిసిల్ల జూన్ 25 ( మనం ప్రతినిధి )**




భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డ బోయిన గోపి గారి అధ్యక్షతన ఎమర్జెన్సీ వ్యతిరేక దినం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ వరకు నల్ల బ్యాడ్జీలతో మౌన నిరసన ర్యాలీ బుధవారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి మాజీ ఎంపీ శ్రీ బూర నర్సయ్య గౌడ్ గారు విచ్చేశారు ఈ కార్యక్రమం తదనంతరం ఎమర్జెన్సీ రోజుల్లో వ్యతిరేకంగా పోరాడి జైలుకు వెళ్లినటువంటి వ్యక్తులను ప్రభాకర్ రావు మరియు కస్తూరి గాల్ రెడ్డి గార్లను సన్మానించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవం (Anti&Emergency –ay) అనేది భారతదేశంలో ప్రతి సంవత్సరం జూన్ 25న జరుపుకుంటారు. 1975లో ఇందిరా గాంధీ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితిని వ్యతిరేకిస్తూ ఈ రోజును జరుపుకుంటారు. ఆ సమయంలో ప్రజాస్వామ్య హక్కులు, వ్యక్తిగత స్వేచ్ఛలను కాలరాశారని, దానిని వ్యతిరేకిస్తూ నేటికీ 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రోజున నిరసన వ్యక్తం చేయడం జరిగింది 1975 జూన్ 25 నుండి 1977 మార్చి వరకు దాదాపుగా 21 నెలలు అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో అత్యవసర పరిస్థితినివిధించారు.ఈ సమయంలో, పౌరుల ప్రాథమిక హక్కులను, స్వేచ్ఛలను ప్రభుత్వం హరించివేసింది. ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవం: ఈ రోజున, ఎమర్జెన్సీ కాలంలో జరిగిన అక్రమాలను, అణచివేతలను ప్రజలు గుర్తు చేసుకుంటారు. ప్రజాస్వామ్యం, భావ ప్రకటన స్వేచ్ఛ యొక్క ప్రాముఖ్యతను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటారు.ఎమర్జెన్సీ సమయంలో జరిగిన అక్రమాలను, అణచివేతలను ఈ సందర్భంగా ప్రజలకు గుర్తు చేస్తూ, ప్రజాస్వామ్యం, భావ ప్రకటన స్వేచ్ఛల ప్రాముఖ్యతను నొక్కి చెబుతారు.ఎమర్జెన్సీ సమయంలో నియంత ఇందిరాగాంధీ తన ప్రత్యర్థులను జైలుపాలు చేయడంతోపాటు ప్రజాస్వామ్య హక్కులను హరించివేసింది. రాజ్యాంగం కల్పించిన పౌరహక్కులు హరించివేయబడ్డాయి. ప్రచార, ప్రసార మాధ్యమాలపై ఆంక్షలు అమలయ్యాయి. పత్రికలపై ముందస్తు సెన్సార్ షిప్ ప్రవేశపెట్టారు. ఏ వార్త అయినా సంబంధిత ప్రభుత్వ అధికారి ఆమోదిస్తే తప్ప ప్రచురణకు నోచుకోని పరిస్థితి నెలకొంది. ఆర్ ఎస్ ఎస్ తో సహా అనేక సంస్థలను నిషేధించారు. క్రమశిక్షణ పేరుతో ప్రభుత్వ ఉద్యోగులపై ఆంక్షలు, నిఘా మొదలైంది. నియంత ఇందిరాగాంధీ, ఆమె పాలనకు వ్యతిరేకంగా ఏ చిన్న వ్యాఖ్య చేసినా అరెస్ట్ చేసి జైలులో పెట్టే పరిస్థితి ఏర్పడింది. ఇందిర కుమారుడు సంజయ్ గాంధీ పెత్తనం నడిచింది. నిర్బంధ కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు జరిగాయి. పాత కాంగ్రెస్, భారతీయ జనసంఘ్, లోక్ దళ్, సోషలిస్ట్ పార్టీల విలీనంతో ఏర్పడిన జనతాపార్టీ లోక్ సభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించింది. ఈ అఖండ విజయం భారత పౌరులది, ప్రజాస్వామ్యానిదే అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్ర మహేష్ మరియు అల్లాడి రమేష్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి దేవేందర్ యాదవ్ కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్ సిరిసిల్ల అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి ఓబిసి మోర్చా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్ మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి పల్లం అన్నపూర్ణ జిల్లా అధికార ప్రతినిధి నవీన్ యాదవ్ మరియు బంధారపు లక్ష్మారెడ్డి మరియు ప్రసాద్ రెడ్డి మరియు దేవసాని కృష్ణ జిల్లా కార్యదర్శి గజ బింకర్ చందు జిల్లా కౌన్సిల్ మెంబర్ నాగుల శ్రీనివాస్ మరియు వెంకటేశ్వరరావు మరియు అంజా గౌడ్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ జూకంటి అఖిల్ మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నే హరీష మరియు ఉపాధ్యక్షురాలు పండుగ మాధవి సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ రుద్రంగి మండల అధ్యక్షులు వేణుగోపాల్ వీర్నపల్లి మండల అధ్యక్షులు లకుపతి నాయక్ వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ కొనరావుపేట్ మండల అధ్యక్షులు మీరాల్కర్ బాలాజీ ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు రామచంద్రం రెడ్డి ముస్తాబాద్ మండల అధ్యక్షులు సౌల క్రాంతి గంభీరావుపేట్ మండల అధ్యక్షులు కోడి రమేష్ చందుర్తి మండల అధ్యక్షులు మోకిలే విజయేందర్ వేములవాడ రూరల్ అధ్యక్షులు పరమేష్ సిరిసిల్ల పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి వైశాలి రాష్ట్ర పదాధికారులు మరియు జిల్లా పదాధికారులు వివిధ మోర్చాల నాయకులు శక్తి కేంద్రం ఇన్చార్జులు మరియు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- నూతన పెన్షన్లు మంజూరు చేయడంలో పూర్తిగా విఫలం



**రామగిరి, జూన్ 25 (మనం న్యూస్):** రామగిరి మండలం సెంటనరి కాలనీ లో పత్రిక విలేకరులతో బిజెపి నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా కూడా ఇంకా వితంతువులకు, వృద్ధులకు, ఒంటరి మహిళలకు నూతన పెన్షన్లు మంజూరు చేయకపోవడం బాధాకరం అని, ఎన్నికల ముందు ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చినాక ప్రజల విశ్వాసాన్ని కోల్పోతుందని. భర్త చనిపోయి రెక్కాడితే డొక్కాడని పరిస్థితుల్లో చాలా కుటుంబాలు ఉన్నాయన్నారు, కుటుంబ సభ్యులు పట్టించుకోని వృద్ధులకు పెన్షన్ రాకపోవడం ఇబ్బందిగా మారింది అలాగే కొందరు కుటుంబ సమస్యల వల్ల భర్తను విడిచిపెట్టి ఇంటిపై ఉంటున్న ఒంటరి మహిళలకు పెన్షన్ ఇవ్వకపోవడం ఇది కాంగ్రెస్ పార్టీ చేతగాని తనానికి నిదర్శనం అని. కాంగ్రెస్ పార్టీ పనితీరు ఓడ ఎక్కిన తర్వాత ఓడ మల్లన్న, ఓడ దిగిన తర్వాత బోడ మల్లన్న అన్న విధంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు కావలసిన సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని. నూతన పెన్షన్లు వెంటనే మంజూరు చేయకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు, బిజెపి మాజీ మండల అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు తీగల శ్రీధర్, సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# బీసీ సంఘం ఆధ్వర్యంలో వీ పి సింగ్ జయంతి వేడుకలు



**జన్నారం,జూన్25(మనం న్యూస్):** జన్నారం మండల బీసీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున మాజీ ప్రధాని వీపీ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కోకన్వీనర్ కడార్ల నరసయ్య మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన గొప్ప మహనీయుడు మాజీ ప్రధాని వీపీ సింగ్ అని కొనియాడారు. బీసీ రిజర్వేషన్లు ఏర్పడడానికి కారపుడైనా మాజీ ప్రధాని వీ.పి సింగ్ కు బీసీలు అందరూ రుణపడి ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ, ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ పురుషోత్తం, మండల అధ్యక్షుడు గూడ అశోక్ ,దాసరి తిరుపతి, గుడ్ల రాజన్న తదితరులు పాల్గొన్నారు

# ఉచిత కంటి ఆపరేషన్ చేసుకున్న వారికి స్వాగతం పలికిన లయన్స్ క్లబ్ సభ్యులు

- మీ గ్రామంలో కూడా ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయాలనుకుంటే సంప్రదించండి
- లయన్స్‌క్లబ్ అధ్యక్షులు మొల్మురి శ్రీనివాస్



**రామగిరి, జూన్ 25 (మనం న్యూస్):** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ లు మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ వారి సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలని మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 55 మంది పాల్గొనగా అందులో టెక్నీషియన్ ప్రభాకర్ పరీక్షలు నిర్వహించిన అనంతరం 25 మందికి కంటి ఆపరేషన్ అవసరం ఉందని గుర్తించి వారికి ఉచిత రవాణా సౌకర్యం కల్పించి, అన్ని సౌకర్యాలు కల్పించి రేకుర్తి కంటి హాస్పిటల్ కి తీసుకెళ్లడం జరిగింది. ఆపరేషన్ పూర్తి చేసుకున్న అనంతరం బుధవారం తిరిగి వారి గ్రామానికి చేరుకున్న సందర్భంగా వారిని కలిసి ఆపరేషన్ జరిగిన విధానాన్ని తెలుసుకొని, తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పి వారికి బ్రెడ్ ప్యాకెట్స్ అందివ్వడం జరిగిందన్నారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడు మొలుమురి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్ ధీటుగా కంటి ఆపరేషన్ రేకుర్తి హాస్పిటల్ లో అన్ని సౌకర్యాలు కల్పించి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ చేయించుకున్న వారు మరి సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది, పేదవారికి సహాయం చేయడానికి ఏ చిన్న అవకాశం దొరికిన లయన్స్ క్లబ్ దానిని సద్వినియోగం చేసుకొని సహాయం చేయడంలో ముందుంటుందని తెలిపారు. మీ గ్రామంలో కూడా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలనుకుంటే లయన్స్ క్లబ్ ను సంప్రదించాలని కోరారు. ఇట్టి కార్యక్రమానికి సహకరించిన రేకుర్తి హాస్పిటల్ చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ సిదుర సురేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి, సభ్యులు ప్రతాప్ రెడ్డి, సత్తి రెడ్డి, శ్రీనివాస చారి, రాకేష్, గుర్రాల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా బండ మాధురి



**రామగిరి, జూన్ 25 (మనం న్యూస్):**రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కల్వచర్ల గ్రామ ఉప సర్పంచ్ గా సేవలు అందించి అనారోగ్యం కారణంగా శివైక్యం అయిన బండ ప్రసాద్ కూతురు తన నాన్న సేవ వారసత్వాన్ని అందిపుచ్చుకొని తను చదువుకున్న న్యాయవాది వృత్తి ద్వారా న్యాయ సేవ చేయడానికి బండ మాధురి ముందుకు రావడం జరిగింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనడం జరుగుతుంది. బుధవారం హైదరాబాద్ లోని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ జనరల్ సెక్రటరీదుద్దిళ్లశ్రీను బాబు ఆశీస్సులతో టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ చేతుల మీదుగా హైకోర్టు ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్, ఆర్ టి ఐ జాయింట్ కన్వీనర్ గా నియామక పత్రం తీసుకోవడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరికి సహాయం చేస్తామని అలాగే తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొంటానని తెలుపుతూ ఇట్టి నియమానికి కృషి చేసిన సింగరేణి అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ చందుపట్ల రమణ కుమార్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కల్వచర్ల గ్రామానికి చెందిన బండ మాధురి నియామకం పట్ల మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ పక్షాన అభినందనలు తెలిపారు.

# పదోన్నతితో బదిలీ అవుతున్న ఓసీ-1 అధికారులకు ఘన సన్మానం



**రామగిరి, జూన్ 25 (మనం న్యూస్):**సింగరేణి ఆర్జీ-3, ఓసి-1 నందు పనిచేస్తూ పదోన్నతితో బదిలి అవుతున్న అధికారులు డి.రమేష్, అందే కోటయ్య లను ఘనంగా సన్మానించారు. మూడు నెలల పాటు ఆర్జీ-3, ఓసీ-1 మేనేజర్ గా పనిచేసి గోదావరిఖని కోల్ మైన్స్ గ్రూప్ ఏజెంట్ గా పదోన్నతి పొందిన డిప్యూటీ జనరల్ మేనేజర్ డి రమేష్, రక్షణ అధికారిగా పని చేస్తున్న అదనపు మేనేజర్ అందే కోటయ్య శ్రీరాంపూర్ ఏరియా ఇందారంఖని 1ఎ ఇంక్లైన్ మేనేజర్ గా పదోన్నతి పొంది బదిలీ అయినా సందర్భంగా ఆర్జీ-3, ఓసి-1 ప్రాజెక్టు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టవాళ్లతో ఘనంగా సన్మానించి వారు గనిలో చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గనిలో సహకరించిన ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, అదే దిశలో మిగతా అధికారులకు, యాజమాన్యానికి సహకరిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధనకు కృషి చేయాలనీ డి రమేష్, అందే కోటయ్య లు కోరారు. ఈ కార్యక్రమంలో గని ప్రాజెక్టు అధికారి జింగిటి రాజశేఖర్, అదనపు మేనేజర్ బైరి రమేష్, రక్షణ అధికారి చిప్ప జనార్ధన్, కాలరీ ఇంజనీర్ జి ఎస్ నజీర్ అహ్మద్, సూపర్వైజర్లు డిటి రావు, మామిడి సాంబయ్య మోతుకూరి సాంబయ్య, డేగ వెంకట్రాజం, రాసపల్లి రాజేందర్, ఊదరి ఓదయ్య, కొలిపాక సారయ్య, కాంటేవాడ బుగ్గాజి, శివగోపాల్, నవ్య, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- **సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్**



**దండేపల్లి, జూన్ 25 (మనం న్యూస్):** సిఐటీయూ ఆధ్వర్యంలో జూలై 9 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని అన్నాడు సిఐటీయూ మంచిర్యాల జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ . గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం రోజున దండేపల్లి మండలం ఎంపీడీవో కార్యాలయంలోని శ్రీ ప్రసాద్ కు సమ్మె నోటీసు అందించిన కార్యక్రమంలో పాల్గొన్న రంజిత్ మాట్లాడుతూ..శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలలోని 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది..కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుంది. కార్మికుల సమిష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుంది. ఉద్యోగ భద్రత, ఉపాధి కోల్పోతారు. కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుంది అని కార్మిక సంఘాలు భావించాయి. దేశంలోని పరిస్థితినంతటినీ సమీక్ష చేసిన కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు 2025 మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయి. కానీ 2025 ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించడం బాధాకరం. కేంద్ర ప్రభుత్వం మే 7న 'ఆపరేషన్ సింధూర్'ను నిర్వహించింది. పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలో దేశ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని 2025 మే 20న జరగాల్సిన సమ్మెను 2025 జూలై 9కి మార్పు చేసింది. జూలై 9న జరిగే సమ్మెను తెలంగాణ రాష్ట్రంలోను అమలు చేసి సమ్మెలో పాల్గొనాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయి. చట్ట వ్యతిరేకమైన 4 లేబర్ కోడ్ల అమలును తక్షణమే రద్దు చేయాలని, స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలని, కనీస వేతనం రూ.26,000/-లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 జూలై 9న జరిగే సమ్మెలో జిల్లాలోని గ్రామ పంచాయితీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నాడు. ఈ కార్యక్రమంలో అవునూరి రాజలింగు, లచ్చన్న, బాణయ్య, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ కారుల సంఘం అధ్యక్షులు గా రాచర్ల వంగల శ్రీనివాస చారి



**ఎల్లారెడ్డి పేట, జూన్ 25 ( మనం న్యూస్):** గొల్లపల్లి బొప్పాపూర్ గ్రామానికి చెందిన స్వర్ణకారులు బుధవారం రోజున సంఘ ఎన్నికలు నిర్వహించారు సంఘం అధ్యక్షులుగా శ్రీ వంగల శ్రీనివాసాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎన్నికలలో ఉపాధ్యక్షులుగా చేపూరి రవికిరణ్ చారిని ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్ చారిని కోశాధికారిగా శ్రీ రామోజీ భాస్కరా చారి నీ గౌరవ అధ్యక్షుడిగా వంగల సురేందర్ చారిని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాయకత్వ బాధ్యతను అప్పగించినందుకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు స్వర్ణకారుల అభివృద్ధికి ఎల్లవేళలా ముందు ఉంటానని సేవలందిస్తాను అని అన్నారు

# ఆకస్మికంగా తనిఖీ చేసిన విద్యాధికారి



**ఎల్లారెడ్డి పేట జూన్ 25 ( మనం న్యూస్)** ఎల్లారెడ్డిపేట మండలం ఎంపీ యుపిఎస్ పదిర పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించిన మండల విద్యాధికారి కృష్ణ హరి నూతన విద్యా సంవత్సరం ఆరంభమైనందున దుస్తులు పుస్తకాలు కాపీల సరఫరాను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా నాణ్యమై విద్యను అందించాలని ఉపాధ్యాయులను కోరారు విద్యార్థుల హాజరు శాతం పెంచాల నీ ఈనెల 25 నుంచి 30 వరకు బేస్ లైన్ టెస్ట్ ఫలితాలను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు అనంతరం క్లాస్ రూమ్ లోకి వెళ్లి విద్యార్థుల స్థితిగతులను మరియు మధ్యాహ్న భోజనం పరిశీలించారు నిర్వాహకులకు సూచనలు సలహాలు అందించారు పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం రవీందర్ జలపతి సీఆర్పీలు ఉన్నారు

# కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి




**మంచిర్యాల,జూన్25 (మనం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగాపోరాడాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు, వేజ్ బోర్డు శాశ్వత సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య పిలుపునిచ్చారు . సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం శ్రీరాంపూర్ ఆర్ కే - 7 గనిలో గేట్ మీటింగ్ నిర్వహించారు . సమావేశానికి ముఖ్య అతిథిగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు, వేజ్ బోర్డు శాశ్వత సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య హాజరున్ అయ్యారు . ఈ సందర్భంగా వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ, స్వాతంత్ర పూర్వం నుంఛి కార్మికులు అనేక పోరాటాలు త్యాగాల ద్వారా సాధించు కున్న 44 కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాయడానికి 4 లేబర్ కోడ్ లుగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాల పిలుపుతో దేశవ్యాప్తంగా జూలై 9 వ తేదీన ఒక్కరోజు దేశవ్యాప్త సమ్మె కు పిలుపునివ్వడం జరిగిందని, బిఎంఎస్ మినహా అన్ని కార్మిక సంఘాలు ఈ సమ్మెకు మద్దతు తెలియజేయడం జరిగిందన్నారు. సింగరేణిలో కూడా కార్మికులంతా కార్మిక సంఘాల భేదం లేకుండా సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కేంద్ర ప్రభుత్వానికి ఈ సమ్మె ఒక చెంపపెట్టు లా ఉండాలని పిలుపునిచ్చారు.సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్క హామీలను అమలు పరుస్తున్నామని, భవిష్యత్తులో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నింటిని అమలు పరుస్తామన్నారు. గుర్తింపు కార్మిక సంఘంగా గెలిచిన వెంటనే ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు 1కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని యాజమాన్యంతో , బ్యాంకు లతో మాట్లాడి ఒప్పించడం జరిగిందని, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మినహా అన్ని బ్యాంకులవారు కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించదానికి అంగీకరించారని తెలిపారు . అదేవిధంగా కార్మికుడు సాధారణ మరణం చెందిన కూడా 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ఇవ్వడం కొరకు బ్యాంకులతో మాట్లాడతామని, ఈనెల 27 న కొత్తగూడెంలో డైరెక్టర్ (పా) తో గుర్తింపు కార్మిక సంఘంతో జరిగే స్ట్రక్చర్ సమావేశంలో కార్మికుల సమస్యలు పైన చర్చించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా, బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు , ఏరియా కార్యదర్శులు ప్రసాద్ రెడ్డి, సంపత్, అడ్డు శ్రీనివాస్, గండి సతీష్,మైనింగ్ స్టాఫ్ నాయకులు శేఖర్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఫిట్ కార్యదర్శి మారపల్లి సారయ్య, ఆకుల లక్ష్మణ్, సహాయ కార్యదర్శి సామిని సదానందం, నాయకులు దుర్గం బానేష్ ,శ్రీనివాస్, యాదగిరి, సందీప్, పవన్, రాజ్ కుమార్, చిలుక రమేష్, మాటూరి వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల బారిన పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు



**జన్నారం,జూన్25(మనం న్యూస్):** మత్తు పదార్థాల బారినపడి తమ విలువైన జీవితాలు నాశనం చేసుకోవద్దని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష సూచించారు రామగుండం కమిషనరేట్ ఆదేశాల మేరకు బుధవారం రోజున మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెల్ ఫోన్ల వినియోగానికి అలవాటు వడ్డ, కొంత మంది విద్యార్థులు ఆన్లైన్ గేమ్స్,గంజాయి, చాక్లెట్లు, మత్తు పదార్థాలు, నార్కోటిక్స్, విస్కీ లాంటివి సేవించడం లాంటి దుర్వ్యసనాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వీటి వల్ల బంగారు భవిష్యత్తు పాడవుతుందని వీటికి దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ తుకారామ్, దేవన్న, దత్తు, కానిస్టేబుల్ సురేష్ ప్రధానోపాధ్యాయులు శివరాజం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జయన్న ఫౌండేషన్ దాతృత్వం

- **నిరుపేద కుటుంబానికి జైపాల్ రెడ్డి అండ**



**హుజురాబాద్, జూన్ 25 (మనం న్యూస్):** హుజురాబాద్ మండలం కనకలగిద్ద గ్రామానికి చెందిన నిరుపేద తాపీ మేస్త్రీ, సగర ఉప్పర కులస్తుడు కురిమిండ్ల నారాయణ ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబం ఇంటి పెద్దను కోల్పోయింది. ఈ విషయం తెలుసుకున్న జయన్న ఫౌండేషన్ ఛైర్మన్ జైపాల్ రెడ్డి తక్షణమే స్పందించారు. మానవతా దృక్పథంతో నారాయణ కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్న జైపాల్ రెడ్డి వారికి 50 కిలోల బియ్యంతో పాటు ₹5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జయన్న ఫౌండేషన్ అందించిన ఈ సహాయం పట్ల గ్రామస్తులు మరియు మృతుడి కుటుంబ సభ్యులు ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. జైపాల్ రెడ్డి దాతృత్వాన్ని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్దలు కొల్లూరి బుచ్చయ్య, కానిగంటి శ్రీనివాస్, కురుమిళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి వారాహీదేవి నవరాత్రి ఉత్సవాలు



**జగిత్యాల జూన్ 25( మనం ప్రతినిధి):** సకల చరాచర సృష్టిని పాలించే సృష్టి స్థితి లయకారిని శ్రీ చక్రవాసిని, శ్రీ లలితమాత సైన్యాధిపతి వారాహీ దేవి నవరాత్రి ఉత్సవాలు గురువారం ప్రారంభమావుతాయని 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితామాత దేవాలయ ఫౌండరీ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య తెలిపారు. జగిత్యాల రూరల్ మండలంలోని పొలాసలో కొలువై ఉన్న లలితమాత ఆలయంలో నేటి నుండి జూలై 5 వరకు వారహీదేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని స్వరూప అన్నారు. కావున భగవత్ భక్తులు అమ్మవారి ఉత్సవాలను తిలకించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని, ఇట్టి కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని స్వరూప తెలిపారు.

# బాల శివప్రసాద్ ను సన్మానించిన విశ్వకర్మ సంక్షేమ సంఘం



**కాల్వ శ్రీరాంపూర్, జూన్ 25 (మనం న్యూస్):** కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ శ్రీ విరాట్ విశ్వకర్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జర్నలిస్టు బాలే శివప్రసాద్ ను ఘనంగా సన్మానించారు. ఇటీవల పెద్దపల్లి జిల్లాలో జరిగిన టి యు డబ్ల్యూ జే జిల్లా కమిటీ ఎన్నికల్లో కాల్వ శ్రీరాంపూర్ మండల సూర్య దినపత్రికలో పనిచేస్తున్న జర్నలిస్ట్ శివప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు గా ఎన్నికైన సందర్భంగా గంగారం గ్రామ విశ్వకర్మ సంక్షేమ సంఘం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా శాలువా కప్పి స్వీట్లు తినిపించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా జర్నలిస్టులు పనిచేస్తారన్నారు.జర్నలిస్టు వృత్తి సమాజంలో వెలకట్టలేనిదని నిత్యం సమస్యలపై పరితపిస్తూ ప్రజలకు తెలిసే విధంగా కృషి చేస్తారన్నారు. బాలే శివప్రసాద్ సూర్య దినపత్రికలో పనిచేయడం అభినందనీయమని మరిన్ని పదవులు అధిరోహించి సదా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంక్షేమ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు ధరణి మణికంఠచారి, ఉపాధ్యక్షులు రంగు సదానందం, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాస్, సహాయ కార్యదర్శి శ్రీరామోజు వెంకటేశ్వర్లు, కార్యదర్శి సేపూరి కనుకాచారి, కోశాధికారి రావుల సంపత్ చారి, గౌరవ సలహాదారులు బొజ్జ వెంకటేశ్వర్లు, ధరణి బిక్షపతి, సభ్యులు మునిగంటి దేవేంద్ర చారి, కందుకూరి రాజన్న, సేపూరి రవీంద్ర చారి, కందుకూరి రవి కిరణ్, సేపూరి సుమన్, రంగు నారాయణ, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకునేలా చర్యలు

- బాలల సదనం నిర్వహణ పకడ్బందీగా చేయాలి
- గ్రామాల్లో ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాల పై అవగాహన కల్పించాలి
- అబార్షన్ కేసులను పూర్తి స్థాయిలో ట్రాక్ చేయాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, జూన్ 25 (మనం ప్రతినిధి): జిల్లాలోని** అనాథ , పాక్షిక అనాథ పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, బాలసదనం లో ప్రస్తుతం 60 మంది పిల్లలు ఉన్నారని, పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రతి ఒక్కరిని పాఠశాలలో ఎన్ రోల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు అవసరమైన పరుపు, బట్టలు, ఇతర సామాగ్రి కొనుగోలు ప్రతిపాదనలు సమర్పించాలని వెంటనే నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. బాల సదనం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పిల్లలు పాఠశాల నుంచి వచ్చిన తర్వాత స్నాక్స్ అందించడం, ఎంగేజ్ చేయడం వంటి ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని అన్నారు. బాలసదనం లో పిల్లలకు మంచి ఆహారం మేన్యూ ప్రకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వృద్ధాశ్రమం వేగవంతంగా పూర్తి చేయాలని, ఫెన్సింగ్ పనులు చేపట్టాలని అన్నారు. జిల్లాలో అనాథ ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలను అనుమతి లేకుండా నడపడానికి ఆస్కారం లేదని అన్నారు. రిజిస్ట్రేషన్ చేయకుండా నడిపే ఆశ్రమాలకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అనాథలు, పాక్షిక అనాథలను గుర్తించి వారికి విద్య అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ నుంచి వచ్చే అనాథ, పాక్షిక అనాథ బాలికల జాబితా ను ఆమోదించి కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో సీట్లు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. అనాథ పిల్లలకు సంబంధించి ఏవైనా ఆస్తులు ఉంటే అవి అన్యాక్రాంతం కాకుండా పిల్లల పేరు మీద రిజిస్టర్ అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామంలో ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాల పై అవగాహన కల్పించాలని, అనాథ పిల్లలు, పాక్షిక అనాథ పిల్లల, బాల్య వివాహాలు సమాచారం ప్రజల నుంచి మనకు నేరుగా వచ్చేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ బాల్యవివాహాలు జరగడానికి వీలు లేదని అన్నారు. జిల్లాలో జరిగే ప్రతి అబార్షన్ కేసు ట్రాక్ చేయాలని అన్నారు. ఆడపిల్ల పుడుతుంది అనే కారణంతో జరిగే అబార్షన్ లను నిలువరించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణను సన్మానించిన కుమార స్వామి



**వెల్గటూర్,జూన్ 25 (మనం న్యూస్):** పద్మశ్రీ పురస్కార గ్రహీత మందకృష్ణ మాదిగ ను బుధవారం హైదరాబాదులోని వారి నివాసంలో ఉమ్మడి వెల్గటూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చేన్న కుమారస్వామి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయానికి వర్గీకరణనే ప్రామాణికమని, ఎమ్మార్పీఎస్ ఉద్యమాల ఫలితంగానే వర్గీకరణ సాధ్యమైందని, కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ తో గౌరవించడం కృష్ణ మాదిగ చేసిన సామాజిక సేవలకు నిదర్శనమని అన్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేత



**కాల్వ శ్రీరాంపూర్ జూన్ 25( మనం న్యూస్):** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శ్రీరాంపూర్ పాఠశాలలో 'ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి - సమాజ భాగస్వామ్యం' కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శ్రీరాంపూర్ ప్రధానోపాధ్యాయులు అత్తె రాజారాం ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా శ్రీరాంపూర్ మండల తహశీల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు, మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్, శ్రీరాంపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్ సునీత చే12వేల రూపాయలవిలువ చేసే విద్యా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా అలింకో సంస్థ ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు (సి డబ్ల్యూ ఎస్ ఎన్ ) అందించే టీ ఏం ఎల్ కిట్ ను ఇనుగాల అక్షిత తండ్రి నరేష్ శ్రీరాంపూర్ అతిధులచే అందజేశారు. ఈ విద్యా సామాగ్రి విద్యా దాతలు శ్రీమతి నరెడ్ల వీరలక్ష్మీ రిటైర్డ్ టీచర్, భూసారపు కృష్ణ సాఫ్ట్వేర్ ఇంజనీర్ కీ.శే.ప్రతాప లక్ష్మీ , హుజురాబాద్ సహకారంతో ఒక సంవత్సరానికి సరిపడా నోట్ బుక్స్, బ్లూ, బ్లాక్ పెన్నులు, పెన్సిల్స్, షార్పెనర్స్, రబ్బర్లు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పిల్లలు చక్కగా క్రమశిక్షణతో చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోని సౌకర్యాలను వినియోగించుకొని వారికి విద్యాబుద్ధులు నేర్పించే మంచి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల సేవలు ఉపయోగించుకోవాలని, సమాజ భాగస్వామ్యం పెరగాలని కోరారు.పాఠశాలలో గత సంవత్సరం ఉన్న విద్యార్థుల సంఖ్య 17 నుండి ఈ సంవత్సరం 35 మంది విద్యార్థుల సంఖ్య పెంచినందుకుగాను పాఠశాల ప్రధానోపాధ్యాయులను,,ఉపాధ్యాయులను ముఖ్య అతిథులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యా దాతలు అందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయుల,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సహ ఉపాధ్యాయులుసిఎచ్.విజయ్ కుమార్, ఐ ఈ ర్ పి ఉపాధ్యాయురాలు శ్రీలత, తల్లిదండ్రులు, ఎ ఏ పి సి ఛైర్ పర్సన్ టి.మౌనిక,సభ్యులు, పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసులో ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

- కరపత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**జగిత్యాల, జూన్ 25 ( మనం ప్రతినిధి):** కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ పేద విద్యార్థులకు ఎస్సీ స్టడీ సర్కిల్ వారి ఆధ్వర్యంలో సివిల్ సర్వీస్ లో ఉచిత శిక్షణ కు సంబంధించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ విడుదల చేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ అధ్యయన కేంద్రం బంజార హిల్స్ రోడ్ నెం 14 కె.బి.ఆర్ పార్క్ కు ఎదురుగా, హైదరాబాద్ నందు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (యు.పి.ఎస్.సి) సివిల్ సర్వీస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సి.యస్.ఎ.టి) 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశానికి సంబంధించి నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షలకు చెందిన నిరుద్యోగులైన, అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బి.సి. మరియు మైనారిటీ వర్గాల వారు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణులై వార్షిక ఆదాయం 3 లక్షలు మించకుండా ఉన్నటువంటి వారు వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో మాత్రమే జులై 7 వరకు దరఖాస్తు జేసుకోవలసిందిగా కోరడమైనది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్దులకు 13.07.2025 రోజున ఎంపిక పరీక్షా నిర్వహించడం జరుగుతుంది. ప్రవేశ పరీక్షలో పొందిన మెరిట్ ఆధారంగా అర్హులైన అభ్యర్దులకు ప్రవేశం కల్పించి యస్సీ స్టడీ సర్కిల్ బంజార హిల్స్ హైదరాబాద్ లో సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్షకు 10 నెలల పాటు ఉచిత వసతి భోజనంతో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కావునా అర్హులైన జిల్లా అభ్యర్దులు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలని కలపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ , ఎస్సీ స్టడీ సర్కిల్ జిల్లా శాఖ డైరెక్టర్ జి. నరేష్ పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహణ




- డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి

**రామగుండం, జూన్ 25 (మనం న్యూస్):** ప్రతి వ్యాపారి తప్పనిసరిగా డిఓ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని అన్నారు రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి. ఈ మేరకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం ట్రేడ్ లైసెన్స్ లపై 48వ డివిజన్ లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంతంలో ఉన్న దుకాణ దారులకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. డిఓ ట్రేడ్ లైసెన్స్ తో వ్యాపారులు పొందే ప్రయోజనాలను ఆయన వారికి వివరించారు. అలాగే వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వివిధ చోట్ల మురుగునీటి కాలువల్లో పూడిక తీత, గోడలపై సందేశాత్మక చిత్రాలతో పెయింటింగ్స్ వేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, వార్డు అధికారులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా పలు పోస్టర్లు ఆవిష్కరణ

- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్, జూన్ 25(మనం బ్యూరో):** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా , కరీంనగర్లో వారం రోజుల పాటు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు . కార్యక్రమంలో భాగంగా బుదవారం కరీంనగర్ కమీషనరేట్ లోని పోలీసు కమీషనర్ కార్యాలయం నందు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా పలు పోస్టర్లను ఆవిష్కరించారు. పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ యువత విద్యార్థులలో మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా సందేశాన్ని వ్యాప్తి చేయడానికి పోరాడటానికి ప్రభావవంతమైన అవగాహన కార్యక్రమాలు ప్రజాభాగస్వామ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ ,డిస్ట్రిక్ట్ చైల్ ప్రొటెక్షన్ అధికారి పర్విన్ , సీసీఆర్బి ఏసీపీ విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్లు పుల్లయ్య రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్ల పై తిరిగే కేజీ వీల్స్ ట్రాక్టర్ల వాడకం నిషేదం



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి జూన్ 25 (మనం ప్రతినిధి):** రోడ్ల పై తిరిగే ట్రాక్టర్లు కేజీ వీల్స్ వాడకం నిషేదించామని, ఎవరు కూడా కేజీ వీల్స్ తో ట్రాక్టర్ల ను రోడ్లపై నడపరాదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేజీ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్డు పై నడపడం వల్ల రోడ్లు శాశ్వతంగా పాడవుతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడటం వల్ల ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించామని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్ తో ప్రయాణిస్తూ దొరికితే మొదటిసారి 5000 రూపాయలు, రెండవసారి 10000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, మూడవసారి దొరికిన వారికి 20 వేల రూపాయల జరిమానా విధించడంతో పాటు సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని, దీనిపై సంబంధిత మండలాల తహసీల్దార్,ఎంపీడీవో, ఎం ఏ ఓ, ఎస్ .హెచ్ .ఓ. అధికారులు అప్రమత్తంగా ఉంటూ రోడ్లపైకి వచ్చిన కేజీ వీల్స్ ను వెంటనే జరిమానా విధిస్తూ, సంబంధిత చట్టం కింద కేసులు నమోదు చేయాలని, కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎమ్మార్పీఎస్ కురిక్యాల గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**గంగాధర, జూన్ 25, ( మనం న్యూస్):** గంగాధర మండలం కురిక్యాల గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని బుధవారం మండల శాఖ అధ్యక్షులు గంగాధర రవి మాదిగ, ఎం ఎస్ పి మండల శాఖ అధ్యక్షులు బెజ్జంకి నరేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా ద్యావ శ్రీనివాస్ మాదిగ, ఉపాధ్యక్షులు అస్తపురం కిరణ్ కుమార్, ద్యావ సురేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి సముద్రాల కిషన్ మాదిగ సంయుక్త కార్యదర్శి సముద్రాల ప్రకాష్, కోశాధికారి వెంకటేష్ మాదిగ, ప్రచార కార్యదర్శి, ద్యావ సురేష్, సముద్రాల రమేష్, సలహా దారులు ద్యావ సంజీవ్, ద్యావ హన్మయ్య, కార్యవర్గ సభ్యులు ద్యావ రాకేష్, సముద్రాల కంకయ్య, అస్తపురం గోపాల్, సముద్రాల వంశీ కుమార్, ప్రళయం, దినాకర్, జాన్, పవన్ కళ్యాణ్, అభిలాస్, రమేష్, అరుణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జులై 7న ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని, అందుకోసం గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ అనుభంద సంఘాల నూతన కమిటీ ల నియామకాలతో పాటు ఎమ్మార్పీఎస్ జెండా గద్దెలు నిర్మించాలని సూచించారు. ఈ సందర్భంగా జెండా గద్దె నిర్మాణంలో భాగంగా బుధవారం గద్దె నిర్మాణం కోసం ముగ్గు పోశారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చిలుముల రాజయ్యా మాదిగ, జిల్లా నాయకులు ద్యావ సంజీవ్, నియోజకవర్గం ఇంచార్జి తడగొండ శంకర్ మాదిగ, సీనియర్ నాయకులు ద్యావ హన్నయ్య, జిల్లా నాయకులు గుడిసె తిరుపతి, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు సముద్రాల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సిసిటివి కెమెరాలతో ట్రాఫిక్ పర్యవేక్షణ

- నగర పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**కరీంనగర్, జూన్ 25 ( మనం బ్యూరో):** మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్తో కలిసి కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ను బుధవారం సందర్శించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్లో భాగంగా కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన సిసిటివి కెమెరాలు, కమాండ్ కంట్రోల్ సెంటర్తో వాటి కనెక్టివిటీ వాటి పనితీరును ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కరీంనగర్ పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ భాగంగా కరీంనగర్లో ఏర్పాటు చేసిన సిసిటివి కెమెరాలు జూన్ 27 నుండి పూర్తిగా అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు. ఈ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను పర్యవేక్షిస్తామని, తదనుగుణంగా చలాన్లు జారీ చేస్తామని తెలిపారు. పౌరుల భద్రతను పెంచడం, రోడ్డు ప్రమాదాలను నివారించడం నగరంలో ట్రాఫిక్ను నియంత్రించడం అని కమిషనర్ పేర్కొన్నారు.



### సీసీటీవీ పర్యవేక్షణలో గుర్తించబడిన ముఖ్యమైన ట్రాఫిక్ ఉల్లంఘనలు

-ట్రాఫిక్ సిగ్నల్ జంపింగ్: ట్రాఫిక్ సిగ్నల్ దాటి ముందుకు వెళ్లడం.
- హెల్మెట్ లేకుండా డ్రైవింగ్: ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించకపోవడం.
- సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్: కారు నడుపుతున్నప్పుడు సీట్ బెల్ట్ ధరించకపోవడం.
- రాంగ్-సైడ్ డ్రైవింగ్: వ్యతిరేక దిశలో డ్రైవింగ్.
- డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించడం: వాహనం నడుపుతున్నప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించడం.
- ట్రిపుల్ రైడింగ్: ఒకే ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించడం.
- అతివేగం / ర్యాష్ డ్రైవింగ్: చాలా వేగంగా లేదా ప్రమాదకరమైన వేగంతో వాహనాన్ని నడపడం.

పైన పేర్కొన్న ట్రాఫిక్ నిబంధనలలో దేనినైనా ఉల్లంఘించినందుకు వాహనదారులకు ట్రాఫిక్ చలాన్లు జారీ చేయబడతాయని కమిషనర్ హెచ్చరించారు. నగర పౌరులు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని పోలీసులకు సహకరించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్, ఖరీముల్లా ఖాన్, రమేష్, వెంకటేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమన్వయంతో నగర అభివృద్ధి



**మొదటి పేజీ తరువాయి**

నగరపాలక సంస్థ లోని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తూ నగర సమగ్ర అభివృద్ధి కోసం పనిచేయాలని కరీంనగర్ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి పమేలా సత్పతి మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. నాళాల్లో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించి వరద నీరు ఎప్పటికప్పుడు వెళ్లిపోయేలా చూడాలని అన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేసే వారిపై నిఘా ఉంచి జరిమానా విధించాలని సూచించారు. అవసరమైన చోట పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, వాటి నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూడళ్లలో అభివృద్ధి పనులు, డివైడర్ల నిర్మాణం, మొక్కల పెంపకం, వాటి నిర్వహణ వాటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. నగరంలోని పార్కులు, వాకింగ్ ట్రాక్స్ సమగ్ర నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. అక్కడ పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రజలు నడిచేందుకు ఏర్పాటుచేసిన ఫుట్ పాత్ లపై ఆక్రమణలు లేకుండా చూడాలని తెలిపారు. కాంట్రాక్టర్లకు షెడ్యూల్ ప్రకారం పారదర్శకంగా చెల్లింపులు జరగాలని అన్నారు. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల నుండి హెల్ప్ లైన్ నంబర్లకు వచ్చే సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి విభాగంలో ఫైళ్ల కదలికలో వేగం పెంచాలని, అధికారులు జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ కాల పరిమితి ముగిసిన పలు నిర్వహణ పనులకు టెండర్ల ప్రక్రియ మొదలు పెట్టాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం మున్సిపల్ కార్యకలాపాలు కొనసాగించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్సులు పొందని వారు సుమారు 9500 మంది ఉన్నట్లుగా సమాచారం ఉందని, వీరంతా ట్రేడ్ లైసెన్స్ పొందే విధంగా చూడాలని అన్నారు. నగరంలో ఎక్కడా అనధికార హోర్డింగ్ ఉండకూడదని అన్నారు. భవనాల నిర్మాణ సమయంలో మెటీరియల్ రోడ్ల పైన వేయకుండా చూడాలని తెలిపారు. అనుమతి లేకుండా రోడ్లను కటింగ్ చేస్తే జరిమానా విధించాలని అన్నారు. నివాసయోగ్యమైన భవనాలకు అనుమతి పొంది వాణిజ్యపరమైన అవసరాలకు ఉపయోగిస్తే వాటిని కమర్షియల్ గా మార్చాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు వేణుమాధవ్, ఖాదర్ మొహినుద్దీన్, అసిస్టెంట్ కమిషనర్ సువార్త, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు యాదగిరి, సంజీవ్ పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల బస్సులను తనిఖీలు చేయాలి



**కరీంనగర్, జూన్ 25 (మనం బ్యూరో):** కరీంనగర్ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల బస్సులను తనిఖీలు చేసి ఫిట్ నెస్ లేని బస్సు లను సీజ్ చేయాలని,స్పెషల్ డ్రైవ్ చెయ్యాలని ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పి పురుషోత్తం కి వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారపు వెంకటేష్,మచ్చ రమేష్ లు మాట్లాడుతూ. విద్యాసంవత్సరం ప్రారంభం మైన నేపథ్యంలో కరీంనగర్ జిల్లా లో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల బస్సులను తనిఖీలు చేయాలని అలాగే ప్రతి బస్సుకు ఎడమవైపు, వెనుక స్కూల్ పేరు చిరునామా, ఫోన్ నెంబర్లు ఉండే విధంగా చూడాలని ఫైర్ సేఫ్టీ బస్సు కిటికీలకు జాలీలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా లో కొన్ని ప్రైవేట్ పాఠశాల బస్సుల్లో సామర్థ్యానికి ఎక్కువగా విద్యార్థులను ఎక్కించుకుంటున్నారని అలాగే అనుమతి లేకుండా ఫిట్ నెస్ లేని బస్సులు అనేకం జిల్లాల్లో తిరుగుతున్నాయని వెంటనే స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. అలాగే బస్సుల పత్రాలను, డ్రైవర్ సామర్థ్యాలను డ్రైవర్ లైసెన్స్ లను పరిశీలించాలని నిబంధనలు పాటించని ఫిట్నెస్ సర్టిఫికెట్స్ లేనటువంటి ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోని బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు కేశబోయిన రాము, నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల సమాచారం ఒకే చోట దొరకడం గొప్ప విషయం



**మెట్ పల్లి, జూన్ 25 ( మనం న్యూస్):** ప్రభుత్వ కార్యాలయాల సమాచారం అప్డేట్స్ అన్నీ ఒకే చోట దొరకడం గొప్ప విషయమని. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బుధవారం ఆయన జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి 'మన మెట్పల్లి యాప్ను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. యువత తీసుకున్న ఈ మంచి ప్రయత్నాన్ని ప్రశంసించారు. ఈ యాప్ను మెట్పల్లి యువత గంగుల సాయి మాధవ్, రెగుంట శరత్, కోయల్కర్ అజయ్ కుమార్, రాజోజి జయదీప్, చెర్లపల్లి యువరాజ్ సంకల్పంతో అభివృద్ధి చేశారన్నారు. ఈ యాప్ లో బస్ టైమింగ్స్, షాపులు, ఆర్టర్లు, టౌన్ మ్యాప్, ప్రభుత్వ కార్యాలయాల సమాచారం, అప్డేట్లు - అన్నీ ఒకేచోట లభ్యమవ్వడం గొప్ప విషయం అన్నారు. గూగుల్ ప్లే స్టోర్ లో మన మెట్ పల్లి యాప్ అందుబాటులో ఉంటుందన్నారు.త్వరలో మరిన్ని ఫీచర్లు రాబోతున్నాయని వారు తెలిపినట్లు ఆయన చెప్పారు.

# డ్రగ్స్ మహమ్మారిపై విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

- విజేతలకు బహుమతి ప్రధానం చేసిన ఎస్ ఐ వంశీకృష్ణ



**గంగాధర, జూన్ 25, ( మనం న్యూస్):** గంగాధర మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతి రావు పూలే పాఠశాలలో స్థానిక ఎస్ ఐ వంశీకృష్ణ పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్ మహమ్మారిపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలను జీవితంపై అవి చూపే ప్రభావం పట్ల అవగాహన కల్పించారు. అనంతరం డ్రగ్స్ పై విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

**ఒద్యారం ప్రభుత్వ పాఠశాలలో.......**

మత్తు పదార్థాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఒద్యారం గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్సై వంశీకృష్ణ పాఠశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల పట్ల, బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. యువత మత్తు సేవించి తమ శరీరాన్ని అనారోగ్యం పాలు చేసుకుంటున్నారన్నారు. యువత మత్తు ముసుగులో పోకుండా విద్యను క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరి తల్లిదండ్రుల పేరును తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.మాదక ద్రవ్యాల పట్ల, వాటి వాడకం వల్ల కలిగే నష్టాలను జీవితంపై అవి చూపే ప్రభావం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో మండల విద్యాధికారి ప్రభాకర్ రావు, పాఠశాల ప్రిన్సిపల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వ్యక్తిపై ఆర్డీవోకు ఫిర్యాదు



**మెట్ పల్లి,జూన్ 25 ( మనం న్యూస్):** మండలంలోని పెద్దాపూర్ గ్రామ పరిధిలోగల ప్రభుత్వ భూమి 5 ఎకరాలను. కబ్జా చేసి దున్నుకుంటున్నాడని పెద్దాపూర్ గ్రామస్తులు. బుధవారం మెట్ పల్లి ఆర్ డీ ఓ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పెద్దాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 619 లో 32 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. అందులో తమ పూర్వీకుల నుండి పాడి పశువుల కోసం, ప్రభుత్వం చెట్ల పెంపకంలో భాగంగా కొన్ని వేల చెట్లు నాటడం జరిగిందన్నారు. అందులో నుండి 5 ఎకరాల భూమిని పొన్నం తిరుపతి గౌడ్. అక్రమంగా కబ్జా చేసి దున్నుకుంటున్నాడన్నారు. ఈ ఐదు ఎకరాల భూమి కబ్జా కాకుండా కాపాడాలని. ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించినట్లు వారు తెలిపారు. ఈ భూమి కబ్జాకు చేసిన తిరుపతి గౌడ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను వారు కోరారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జీవన్‌రెడ్డి



**జగిత్యాల జూన్ 25 ( మనం ప్రతినిధి):** పట్టణంలోని 20వ వార్డు లో కాంగ్రెస్ నాయకులు మానపురి మహేష్ కి ప్రమాదవశాత్తు గాయపడి లెగ్ ఫ్యాక్చర్ కావడంతో వారి నివాసంలో కలిసి వారి ఆరోగ్య పరిస్థితి మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి అడిగి తెలుసుకుని పరామర్శించారు. వారి వెంట. మాజీ కౌన్సిలర్ దుర్గయ్య యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భీరం రాజేష్ మాజీ యువజన నాయకులు గుండ మధు,నాయకులు ఉన్నారు.

# గ్రానైట్ క్వారీలను ఏఎస్ పి ఆకస్మిక తనిఖీ



**గంగాధర, జూన్ 25, ( మనం న్యూస్):** గంగాధర మండలంలోని గ్రానైట్ క్వారీలలోని ఎక్స్ ప్లోజివ్ మ్యాగజైన్ లలో కరీంనగర్ రూరల్ ఏఎస్ పి శుభమ్ ప్రకాష్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. బుధవారం గంగాధర మండలంలోని గట్టుభూత్కూరు, ఒద్యారం, గర్శకుర్తి, చిన్న అచ్చంపల్లి గ్రామంలోని గ్రానైట్ క్వారీలలో ఉపయోగించే పేలుడు పదార్థాలు, వాటి గడువు తీరిన, నిల్వ , సరఫరా, లైసెన్స్ లాంటి అనుమతులకు సంబంధించిన పలు పత్రాలను తనిఖీ చేశారు. గ్రానైట్ లను పగులగొట్టడానికి వారు అవలంబించే విధానాలు లాంటి విషయాలు వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలలో చొప్పదండి సిఐ. ప్రదీప్ కుమార్, గంగాధర ఎస్ ఐ. వంశీ క్రిష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిందితులపై చర్యలు తీసుకోవాలి



**మంచిర్యాల, జూన్ 25 (మనం న్యూస్):** దాడులకు కుట్ర పన్నిన వారితో సహా, నిందితులపై చర్యలు తీసుకోవాలని ,రాజకీయ ఒత్తిడితో తమ అధికారాన్ని దుర్వినియోగం చేసినందుకు బాధ్యతాయుత మైన పోలీసు అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ను కోరారు. బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ , మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు తనయుడు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ లతో కలిసి మంచిర్యాల పట్టణ బిఆర్ఎస్వీ నాయకులు దగ్గుల మధు తనపై రాజకీయ ప్రేరేపిత భౌతిక దాడులు, ప్రాణాలకు బెదిరింపులు, తప్పుడు ఎఫ్ఐఆర్లకు సంబంధించిన విషయాలపై తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కు బుధవారం ఫిర్యాదు చేశారు.

## విలేకరుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల్లో 50శాతం రాయితీ ఇప్పించాలి



**మెట్‌పల్లి, జూన్ 25 (మనం న్యూస్):** విలేకరుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో. ఫీజుల్లో 50% రాయితీ ఇప్పించాలని. బుధవారం పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ మేకల చంద్రశేఖర్ కు. టి యు డబ్ల్యూ జే ( ఐ జే యు ) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు. బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు. డిఇఓ అర్హత గల విలేకరుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో. ఫీజుల్లో 50% రాయితీ కల్పించేందుకు సర్క్యులర్ జారీ చేసినట్లు వారు తెలిపారు. ఆ సర్క్యులర్ కాపీని ఎం ఈ ఓ కు అందించి. అర్హత గల విలేకరుల పిల్లలకు రాయితి కల్పించాలని కోరినట్లు వారు తెలిపారు.

## శుక్రవారం శ్రీ వెంకటేశ్వర స్వామి హుండి లెక్కింపు



**చిగురుమామిడి, జూన్ 25 (మనం న్యూస్):** చిగురుమామిడి మండల పరిధిలోనిసుందరగిరి గ్రామంలో భక్తులకు కొంగుబంగారమై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి హుండి లెక్కింపు ఈనెల 27 తారీకు శుక్రవారం రోజున ఉదయం 10:30 గంటలకు దేవాలయంలో స్వామివారి కానుకలులెక్కింపు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహణాధికారి కె రాజకుమార్ ఛైర్మెన్ చొల్లేటి శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు, ఆలయ ధర్మకర్తలు, గ్రామస్తులు, స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు హుండి ఈలెక్కింపులో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ఈవో తెలిపారు,


## మాజీ ఎంపిటిసి కుంటయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి



**తంగళ్ళపల్లి జూన్ 25(మనం న్యూస్):** తంగళ్ళపల్లి మండలం అంకుశాపూర్ గ్రామంలో మాజి ఎంపీటీసీ కుంటయ్య ఇటీవల ఆత్మహత్య చేసుకోగా కుంటయ్య చిత్రపటానికి నివాళులర్పించి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేసిన మాజి జెడ్పిటిసి కోడి అంతయ్య అతని కుటుంబ సభ్యులను పరామర్శించి, మనో ధైర్యం కల్పించారు. ఆర్థిక ఇబ్బందులు, సమస్యలతో చనిపోయిన మాజి ఎంపీటీసీ కుంటయ్య కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు అండగా ఉండి ఆదుకోవాలని కోడి అంతయ్య విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ కుంటయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని మాట ఇచ్చి అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అడగట్ల భాస్కర్,పరశురాములు,కడారి నవీన్ రెడ్డి, దోర్నాల నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఔత్సాహిక మహిళలకు అవగాహన సదస్సు

- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్



**నస్పూర్,జూన్ 25(మనం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల స్వయం సహాయక సంఘాల ఔత్సాహిక మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రపంచ బ్యాంక్ నిధులతో భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న ర్యాంప్ (రైసింగ్ అండ్ యాక్సలెరేటింగ్ ఎం.ఎస్.ఎం.ఈ. పెర్ఫారెన్స్)లో భాగంగా ప్రభుత్వ పరిశ్రమల శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థల సంయుక్తంగా అలీప్ (అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్రెనియర్ ఆఫ్ ఇండియా) సంస్థ సారథ్యంలో ఒక్క రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మాట్లాడుతూ ఔత్సాహిక మహిళలకు అవగాహన సదస్సు అనంతరం 15 రోజుల పరిశ్రమ నిర్వహణ, ఉత్పత్తుల మార్కెటింగ్ మెళకువలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఆచరణీయ పరిశ్రమలకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్, బ్యాంకుల ద్వారా ఋణ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జి.ఎం., అలీప్ సంస్థ అధ్యక్షులు రమాదేవి, ప్రాజెక్టు అధికారి ఖాసీం మహమ్మద్, ప్రాజెక్టు సమన్వయకర్త వంశీ, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి, డి.పి.ఎం., ఎ.పి.ఎం. జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## అధికార ప్రతినిధిని సన్మానించిన సేవా సమితి సభ్యులు



**రామగుండం, జూన్ 25 (మనం న్యూస్):** రామగుండం-1 ఏరియాకు అధికార ప్రతినిధిగా పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సింగరేణి సేవా సమితి సభ్యులు, ఫ్యాకల్టీ మెంబర్స్ వారిని పర్సనల్ విభాగంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సేవా సభ్యులు మాట్లాడుతూ... సింగరేణిలోనే కీలకమైన రామగుండం ఏరియా-1 అధికార ప్రతినిధిగా భాద్యతలు చేపట్టటం గొప్ప అవకాశమని అన్నారు. ఈ కార్యక్రమములో సేవా సభ్యులు రమాదేవి, సత్యావతి, పద్మ, రేష్మ, శ్రీదేవి, స్రవంతి, శారద, లత, వనితా, సేవా సమితి కో-ఆర్డినేటర్ మేడి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులందరికీ జీరో సర్వీసు తో బదిలీలు చేపట్టాలి



- టి.జి.యు.ఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు నూనావత్ రాజు

**జగిత్యాల, జూన్ 25( మనం ప్రతినిధి):** ప్యానల్ గ్రేడ్ ప్రధానోపాధ్యాయులకు జీరో సర్వీసు తో కూడిన బదిలీలతో పాటు స్కూల్ అసిస్టెంట్స్ కు పి.జి.హెచ్.ఎం పదోన్నతులు చేపట్టాలనే ఉద్దేశంతో విద్యాశాఖ ప్రతిపాదనలు తయారు చేసి ముఖ్యమంత్రి అనుమతి కోసం సి.ఎం.వో కార్యాలయం కు పంపినట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు కూడా జీరో సర్వీసు తో కూడిన బదిలీలు చేపట్టాలని, దానితో పాటు ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం పదోన్నతులు, స్కూల్ అసిస్టెంట్స్ పదోన్నతులు, మిగులు భాషా పండితులకు, ఎస్.జి.టి లకు ప్రమోషన్లు కల్పించాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు నూనావత్ రాజు ప్రభుత్వాన్ని కోరారు. కేవలం పి.జి హెచ్.ఎం లకు మాత్రమే జీరో సర్వీసు తో బదిలీలు, స్కూల్ అసిస్టెంట్స్ పిజి హెచ్.ఎం పదోన్నతులు చేపట్టడం ద్వారా క్రింది స్థాయిలో ఖాళీలు ఏర్పడడంతో విద్యాప్రమాణాలు కుంటు బడే ప్రమాదం ఉంది. అలాగే విద్యాబోధన లో, ఫలితాలలో తీవ్ర ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు . ఈ ఆటంకాలను అధిగమించడం లలో భాగంగా పి.జి.హెచ్.ఎం లతో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరికి కూడా జీరో సర్వీసు తో కూడిన బదిలీలు యస్.జి.టి లకు, మిగులు భాషా పండితులకు పదోన్నతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జరూపుల గోవింద్ ,శేఖర్,రవి పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశుమందిర్ హై స్కూల్‌నుసందర్శించిన స్వశోధన్ ట్రస్ట్ సభ్యులు




**కరీంనగర్, జూన్ 25(మనం బ్యూరో):** నగరంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ హై స్కూల్ను బుదవారం స్వశోధన్ ట్రస్ట్ సభ్యులు సందర్శించారు. పాఠశాలలో కొనసాగుతున్న విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల ప్రగతి, బోధన పద్ధతులను సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు వెయ్యి మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో ప్రశాంతమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు పాఠశాల నిర్వహణను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ రాజమౌళి వివరించిన ప్రకారం, ట్రస్ట్ సభ్యులు పాఠశాలలో డిజిటల్ విద్యను మరింత బలోపేతం చేసేందుకు 28 డిజిటల్ బోర్డులు, 30 కంప్యూటర్లను అందజేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు విద్యా రంగంలో మరిన్ని ఆధునిక సాంకేతిక సౌకర్యాలను పొందగలరని, దాంతోపాటు డిజిటల్ లెర్నింగ్ పట్ల అవగాహన పెంపొందుతుందని ట్రస్ట్ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మహోన్నత సహకారానికి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం ఇలాంటి సహకారాలు భవిష్యత్తులోనూ కొనసాగుతాయని, విద్యార్థుల విజయాలు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ రాజమౌళి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డా. ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తణుకు మహేష్, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందా, గట్టు రాం ప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులాదేవి పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి




**మంచిర్యాల, జూన్ 25 ( మనం న్యూస్):** కేంద్రంలోని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జూలై 9న జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో అన్నివిభాగాలు, ప్రభుత్వ ప్రైవేటు రంగాల కార్మికులు,ముఖ్యంగా సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచారు . బుధవారం వారు మాట్లాడుతూ, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, దేశంలో పేరుగాంచిన ప్రభుత్వ రంగ సంస్థలను నవరత్నా మినీ రత్న బిరుదులతో ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పించిన పరిశ్రమలను కార్పొరేట్ రంగానికి అమ్మివేసిందన్నారు . ప్రైవేటీకరణకు ఆటంకంగా ఉన్న, కార్మికుల పోరాడి సాధించు కున్న 29 కార్మిక చట్టాలను కార్పొరేట్ల కనుకూలంగా మార్చి 4 లేబర్ కోడ్ లు గా కుదించి, స్వదేశీ విదేశీ బడా కార్పొరేట్ కంపెనీల జేబులు నింపడానికి నేడు దేశంలో కార్మికులకు ఉద్యోగ భద్రత, ఉపాధి అవకాశాలు లేకుండా చేసే పరిస్థితికి దిగజార్చింద న్నారు.కార్పొరేట్లకు లాభాలు తీసుకొచ్చి పెట్టే పరిశ్రమలుగా మార్చివేసిందని, దేశభక్తి ముసుగులో దేశ సంపదను లూటీ చేసే దళారి బూర్జువా వర్గాలకు సేవ చేస్తున్నదని, ఇలాంటి పరిస్థితులలో తాము పోరాడి సాధించుకున్న చట్టాలతో పాటు తమ దేశ పారిశ్రామిక రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన దేశ కార్మిక వర్గం పై ఉన్నదని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎండి వోజి ఆర్ (హెచ్ఎంఎస్),టి మని రామ్ సింగ్( టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), ఎం డి చాంద్ పాషా( ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి) ఏ మహేందర్ (ఎస్ జి కే ఎస్ రాష్ట్ర కన్వీనర్) ఏఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజన్న , టీఎస్ యుఎస్ గౌరవ అధ్యక్షులు జి శంకర్,ఎం. పోచమల్లు ,జి వెంకటస్వామి, మల్లేష్ ,దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కూని చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది




**మంచిర్యాల,25,జూన్ , ( మనం న్యూస్):** ప్రజాస్వామ్యాన్ని కూని చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మి నారాయణ విమర్శించారు . 1975 లో అప్పటి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్యంలో చీకటి అధ్యయనంగా ఆవిర్భవిస్తూ బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రం ఐబీ చౌరస్తాలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఎమర్జెన్సీ వ్యతిరేక ర్యాలీని నిర్వహించారు .ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు యెండల లక్ష్మి నారాయణ , సీనియర్ నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి, రఘునాథ్ వెరబెల్లి లు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే లక్ష్మి నారాయణ మాట్లాడుతూ, అప్పటి ఇందిరాగాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ 1975 జూన్ 25 న దేశ వ్యాప్తంగా ఎమర్జెన్సీ విధించి ప్రతిపక్ష నాయకులను జైల్లో బంధించారని అన్నారు.కానీ ఇప్పుడు రాహుల్ గాంధీ బీజేపీ రాజ్యాంగాన్నిమారుస్తుందని తప్పుడు ప్రచారం చేసి ప్రజల్లో విష ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పురుషోత్తం, ముల్కల్ల మల్ల రెడ్డి, కొయ్యల ఎమాజీ, మున్నా రాజా సిసోడియా, దుర్గం అశోక్, బియ్యాల సతీష్ రావు, ఆకుల అశోక్ వర్ధన్, ఎనగందుల కృష్ణ మూర్తి, మోటపలుకుల తిరుపతి, పానుగంటి మధు, మోటపలుకుల గురువయ్య, గాజుల ముఖేష్ గౌడ్, మల్యాల శ్రీనివాస్, గుండా ప్రభాకర్, గాదె శ్రీనివాస్, జోగుల శ్రీదేవి, మాదవరపు వెంకట రమణ రావు, రఘునందన్, మోతె సుజాత, బొప్పు కిషన్, సుధాకర్ రావు, కర్రె లచ్చన్న, అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, గడ్డం స్వామి రెడ్డి, బందెల రవి గౌడ్, తుమ్మ శ్రీపాల్, ఠాకూర్ ధన్ సింగ్, మంత్రి రామన్న, తదితరులు పాల్గొన్నారు.



## విశ్వకర్మల అభినందన సభ కరపత్ర ఆవిష్కరణ

**చిగురుమామిడి :జూన్ 25 (మనం న్యూస్):** జులై 1-07-2025 న వరంగల్ జిల్లాలోని కీర్తి గార్డెన్ భద్రకాళి దేవాలయం ఎదురుగా విశ్వకర్మల అభినందన సభ నిర్వహించడం జరుగుతుందని విశ్వకర్మల రాష్ట్ర సహాయ కార్యదర్శి కొత్తపెల్లి సత్యనారాయణ అలాగే విశ్వకర్మల మండల ఆధ్యక్షులు శ్రీ రామోజీ రాజ్ కుమార్ సంయుక్తంగా మాట్లాడారు బుధవారం చిగురుమామిడి మండల కేంద్రంలో అభినందన సభ కరపత్రిక ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జాతీయ నాయకులు ఆచార్య రాచ మల్ల పున్నమ్మచార్యులు ఆదేశాల మేరకు అలాగే తెలంగాణలోని విశ్వకర్మ కుటీర పరిశ్రమకు సబ్సిడీ విద్యుత్ 5 హెచ్పి నుండి 25 హెచ్పి వరకు సబ్సిడీ సాధించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి వీరితోపాటు మంత్రి వర్గానికి విద్యుత్ అధికారులకు అభినందన సభ ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు విశ్వకర్మలు భారీ సంఖ్యలో పాల్గొని విశ్వకర్మల అభినందన సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు ఈ కరపత్రావిస్కరణలో ఉపాధ్యక్షులు అనువోజు బాలకృష్ణ ఆచారి, చిగురుమామిడి గ్రామ శాఖ అధ్యక్షులు పోలో సదాచారి, కార్యదర్శి జనార్ధన చారి, విశ్వకర్మలు సుధాకర్, సదా చారి, వెంకటరమణ, కుమారస్వామి, చిరంజీవి, రాజయ్య, రమేష్, సత్తయ్య, నరేష్, అభిషేక్, చంద్రకళ, రత్నవ్వ, అంజలి, తదితరులు పాల్గొన్నారు

# అవినీతికి కేరాఫ్ మాజీ మేయర్ సునీల్ రావు

- గంగులను విమర్శించే స్థాయి నీది కాదు
- బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరి శంకర్



**కరీంనగర్, జూన్ 25(మనం బ్యూరో):** కరీంనగర్ అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ని విమర్శించే స్థాయి అవినీతి అనకొండ కేరాఫ్ సునీల్ రావుకు లేదనీ బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ బుదవారం ప్రకటనలో తెలిపారు. అధికార దాహం కోసం పార్టీలు మారి అధికారం అనుభవించి ఆస్తులు సంపాదించుకున్నాక నమ్ముకున్నోళ్ళను నట్టేట ముంచే రకం సునీల్ రావు దని విమర్శించారు. గతంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి బండి సంజయ్ ఒక్క రూపాయి తేలేదని మీడియా సాక్షిగా చెప్పిన సునీల్ రావు నేడు కరీంనగర్ అభివృద్ధి అంతా బండి సంజయ్ చేశాడనడం హాస్యాస్పదం అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మేయర్ గా ఐదు సంవత్సరాలు ఉండి బిఆర్ఎస్ నాయకులను ఇబ్బంది పెట్టిన ఘనత సునీల్ రావుదని విమర్శించారు. మేయర్ గా ఐదు సంవత్సరాల కాలంలో ఎంత సంపాదించావో విదేశాల్లో కూడబెట్టిన ఆస్తులతో సహా నీ బండరాన్ని త్వరలో బయటపెడతామన్నారు. కరీంనగర్ కు స్మార్ట్ సిటీ తెచ్చింది వినోద్ కుమార్ అని స్మార్ట్ సిటీ వచ్చినప్పుడు బండి సంజయ్ కుమార్ కార్పొరేటర్ గా ఉన్నాడని ఎన్నో సందర్భాల్లో చెప్పిన నీవు ఈరోజు బండి సంజయ్ జపం చేయడం విడ్డూరంగా ఉందన్నారు.కరీంనగర్ ప్రజాకోర్టు లో శిక్ష తప్పదనీ కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ద్వితీయ శ్రేణి నాయకులు లేక ఊసరవెల్లి సునీల్ రావును చేర్చుకొని ఆయనతో మీడియా సమావేశం పెట్టించే స్థాయికి దిగజారడం ,కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి బండి సంజయ్ కి అవగాహన లేక చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలన్నారు. కరీంనగర్ నియోజకవర్గం అభివృద్ధిపై కృషి చేయాలని బండి సంజయ్ కి సూచించారు.

# ఇందిరమ్మ ఇళ్లు కలలకి నెరవేర్చే ప్రజాస్వామ్య సంకల్ప ఫలితం

- మంత్రి డా. వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల,25,జూన్ , ( మనం న్యూస్):** ఇందిరమ్మ ఇళ్లు సామాన్య కుటుంబాల గృహ కలలకి నెరవేర్చే ప్రజాస్వామ్య సంకల్ప ఫలితంగా నిలుస్తున్నాయి తెలంగాణ రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి అన్నారు . బుధవారం భీమారం మండల కేంద్రంలోని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ తో పాటు రైతు వేదికలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వమే నిరుపేదలకు ఆశ్రయం కల్పించే స్థిర నివాస హక్కును నిజం చేస్తున్నదని అన్నారు. లబ్ధిదారుల చిరునవ్వే ప్రభుత్వానికి నిజమైన విజయ సాక్ష్యమని,అందరికీ సమానావకాశాలు కల్పించేందుకు ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి



**వేములవాడ జూన్ 25(మనం న్యూస్):** యువత క్రీడల్లో రాణించాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి లక్ష్మీనరసింహారావు అన్నారు. బుధవారం పట్టణానికి చెందిన 17వార్డు మాజీ కౌన్సిలర్ ముద్రకోల వెంకన్న ఆధ్వర్యంలో ఐబీపీ గ్యాస్ గోదాం మైదానంలో ఏర్పాటుచేసిన ముద్రకోల వెంకన్న ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ను చల్మెడ లక్ష్మీనరసింహారావు టాస్ వేసి ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులతో మాట్లాడి టోర్నమెంట్ ను విజయవంతం చేయాలన్నారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల్లో రాణించి వారి ప్రతిభ చాటుకోవాలన్నారు. యువతను ప్రోత్సహించి ఇలాంటి టోర్నమెంట్ ను నిర్వహిస్తున్న నిర్వాహకులు మాజీ కౌన్సిలర్ ముద్రకోల వెంకటేశం ను ఆయన అభినందించారు. అనంతరం చల్మెడ గారికి నిర్వాహకులు, క్రీడాకారులు శాలువతో సత్కరించి సన్మానించారు. మూడు రోజులపాటు జరిగే ఈ టోర్నమెంట్లో 17వ వార్డు నుండి నాలుగు జట్లు పాల్గొంటున్నాయని శుక్రవారం ఫైనల్ జరుగనున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్ లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, జోగిని శంకర్, సిరిగిరి చందు, గోలి మహేష్, నాయకులు కొండ కనుకయ్య, అంజద్ పాషా, సందీప్, పర్వేజ్, గణేష్, రాకేష్, గోసుకుల రవి, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, టోర్నమెంట్ నిర్వాహకులు వడ్లురి విష్ణు, మిరియాల సంతోష్, కందుకురు తారక్, శీలం విజయ్ యాదవ్, మద్దినేని హరిక్రిష్ణ తదితరులు ఉన్నారు.

# పెయింటింగ్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు



**చొప్పదండి, జూన్ 25(మనం న్యూస్):** చొప్పదండి మండల కేంద్రంలోని కృష్ణవేణి స్కూల్లో పెయింటింగ్ లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు స్కూలు కరస్పాండెంట్ పద్మాకర్ రెడ్డి మరియు చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి బహుమతులను విద్యార్థులకు బహుకరించినారు చొప్పదండి పట్టణం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో మాధక ద్రవ్యాలకు మాదకద్రవ్యాల అవగాహనపై పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెయింటింగ్ పోటిలో పాల్గోని ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎస్ఐ నరేష్ రెడ్డి విద్యార్థులను అభినందించినారు .మరియు మాధక ద్రవ్యాల వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి , కానిస్టేబుళ్లు సృజన్కుమార్, అనిల్, ఖలీఫా , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: ఎస్ఐ లింబాద్రి



**వేములవాడ జూన్ 25(మనం న్యూస్):** యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తమ భవిష్యత్తు పై దృష్టి పెట్టాలని వేములవాడ ఎస్ఐ లింబాద్రి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్లో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు చాక్లెట్ల రూపంలో డ్రగ్స్ సరఫరా అవుతున్న ఘటనలను ఉదాహరణగా పేర్కొంటూ, అటువంటి వాటి నుంచి దూరంగా ఉండాలని, ఏవైనా అనుమానాస్పద పదార్థాలు కనిపిస్తే వెంటనే 100కు ఫోన్ చేయాలని సూచించారు. మత్తు పదార్థాలు వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాక, సమాజాన్ని కూడా నాశనం చేస్తాయని ఆయన హెచ్చరించారు.పాఠశాల ప్రిన్సిపల్ హరికిషన్ మాట్లాడుతూ, యువతను రక్షించేందుకు తీసుకుంటున్న చర్యలపై వేములవాడ పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమా రమేష్, డైరెక్టర్ శివ సాయిచరణ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నంను కలసిన కాంగ్రెస్ నాయకులు



**ఎల్లారెడ్డి పేట, జూన్ 25 ( మనం న్యూస్):** ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం హైదరాబాదులోని సచివాలయం వద్ద రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం మండలాల్లోని వివిధ గ్రామాల్లోని కొత్తగా రోడ్లు నిర్మించాలని పాత రోడ్లు గుంతలుగా ఏర్పడ్డాయని రోడ్లు రిపేరును చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ రాంరెడ్డి తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ పడిగల రవీందర్ ఉన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ



**వేములవాడ, జూన్ 25(మనం న్యూస్):** వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గొర్రె రాజవ్వ-మైసయ్యలకు చెందిన ఇల్లు సోమవారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాన్ని గురికాగా బుధవారం రోజున బాధిత కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. ముందుగా ప్రమాదం జరిగిన ఇంటిని పరిశీలించి రాజవ్వ కుటుంబ సభ్యులతో ఆయన మాట్లాడారు. ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం కావడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. వారి వెంట మండల అధ్యక్షుడు గోస్కుల రవి, సీనియర్ నాయకులు ఏస తిరుపతి, గడ్డం హన్మండ్లు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేశం, గ్రామశాఖ అధ్యక్షులు తీగల శ్రీనివాస్, పసుల అంజి, సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, గ్రామస్తులు స్థానికులు ఉన్నారు.

# హత్యకేసులో ఏడుగురికి యావజ్జీవ కారాగార శిక్ష



**ఇబ్రహీంపట్నం జూన్ 25 ( మనం న్యూస్)** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో 2021 సంవత్సరంలో. సంచలనం సృష్టించిన హత్య కేసులో జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి సి. రత్న పద్మావతి. బుధవారం (జూన్ 25, 2025) రోజున. కీలక తీర్పును ఇచ్చారు. క్రైమ్ నంబర్ 100/2021, ఎస్.సి. 09/2022, ఐపీసీ సెక్షన్లు 302 (హత్య), 307 (హత్యాయత్నం), 109 (దుష్ప్రేరణ), 506 (నేరపూరిత బెదిరింపు)ఆర్/డబ్ల్యూ34 (సాధారణ ఉద్దేశ్యం) కింద నమోదైన ఈ కేసులో మొత్తం ఏడుగురు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

# ప్రధానోపాధ్యాయుడికి మెమో జారీ




**ఎలిగేడు జూన్25 మనం న్యూస్ :** ఎలిగేడు మండలంలోని నర్సపూర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయు లుగా విధులు నిర్వహిస్తున్న పులి వెంకటేశ్వర్ రెడ్డి విధుల్లో నిర్లక్ష్యంగా తరగతి గదిలో నిద్రిస్తున్నారని మనం దినపత్రికలో ఈ నెల 24 లో ప్రచురిత్యం అయినందున. పెద్దపల్లి జిల్లా విద్యాధికారుల ఆదేశాల మేరకు నర్సాపూర్ ప్రధానోపాధ్యాయుడు పై మెమో జారీ చేసినట్లుగా ఎలిగేడు ఎంఈఓ నరేంద్ర చారి తెలిపారు.

# జలశక్తి అభియాన్ పనుల పరిశీలన




**జైపూర్, జూన్ 25 (మనం న్యూస్):** కేంద్ర జలశక్తి అభియాన్ కార్యక్రమం కింద చేపట్టిన పనులను బుధవారం అధికారులు పరిశీలించారు.జైపూర్ మండల కేంద్రంలో జరిగిన 64 రకాల పనులను జల శక్తి అభియాన్ శాస్త్రవేత్త రాంబాబు పరిశీలించారు.దానితోపాటు మండలంలో పలు ప్రదేశాల్లో పర్యటించి గ్రామాల్లో నీటి సంరక్షణ పనులు ఏ విధంగా జరుగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు.ఇంకుడు గుంతలు చెరువుల అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్, డి ఆర్ డి ఏ సదానందం,శ్రీనివాస్,రాజు కుమార్,టెక్నికల్ ఆఫీసర్ సత్యనారాయణ, కుమారస్వామి, సురేష్, ఏపీవో, ఈ సి, టి ఏ, ఎస్ లు పాల్గొన్నారు.

# ఆర్ఓబి మెట్లను ప్రారంభించిన మంత్రి వివేక్



**రామకృష్ణాపూర్,జూన్ 25 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కార్మిక,ఉపాధి కల్పన,పరిశ్రమల, గనుల శాఖల మంత్రి గడ్డం వివేక్ రామకృష్ణాపూర్ పట్టణంలో విస్తృతంగా పర్యటించారు, క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 14వ వార్డులో 28 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్,సిసి రోడ్డు,డ్రైనేజీలను ప్రారంభించారు, క్యాతనపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద కుర్మ పల్లి, కృతనపల్లి ప్రజల సౌకర్యార్థం 15లక్షల వ్యయంతో నిర్మించిన మెట్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి ఉద్దాల శ్రీనివాస్,మాజీ క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ జంగం కల,మాజీ వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి, నాయకులు అబ్దుల్ అజీజ్,గాండ్ల సమ్మయ్య,మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

# ఆర్జీ-3, ఏ పి ఏ మినిస్టీరియల్ స్టాఫ్ ఆత్మీయ సమ్మేళనం



**రామగిరి, జూన్ 25 మనం న్యూస్:** ఆర్జీ-3 మరియు ఏపీఏ ఏరియాలలో ఉన్న క్లరికల్ ఉద్యోగులు ఐక్యత సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ఇందులో ఏరియాలో ఉన్న క్లరికల్ ఉద్యోగులు అందరూ హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో క్లరికల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించడం, భవిష్యత్తులో క్లరికల్ ఉద్యోగుల సమస్యలపై ఐక్యంగా పోరాడాలని నిర్ణయించడం జరిగింది. క్లరికల్ సిబ్బంది కొరత వల్ల పనిభారం పెరిగింది. కావున క్లారికల్ పోస్టుల భర్తీ చేయాలని కోరుతున్నారు. క్లరికల్ గ్రేడ్ లో రిక్రూట్మెంట్ అయినా రిటైర్మెంట్ నాటికి కూడా అదే గ్రేడ్ లో ఉండాల్సిన పరిస్థితినీ మారుస్తూ, ఎగ్జిక్యూటివ్ క్యాడర్లో రిటైర్మెంట్ నాటికి ఉండేలాగా ప్రమోషన్ పాలసీని మెరుపు పరచాలని కోరడం జరిగింది.

# అంగరంగ వైభవంగా బీరన్న జాతర



**శంకరపట్నం, జూన్ 25( మనం న్యూస్):** శంకరపట్నం మండలం అంబాలాపూర్ గ్రామంలో అంగరంగ బీరన్న జాతరను బుధవారం నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శి దుర్గపు తిరుపతి గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు ఎగుర్ల ఎల్లయ్య మాట్లాడుతూ గొల్ల కురుమ యాదవులు ఘనంగా నిర్వహించుకునే కుల దైవమైన వీరన్న జాతర అని ఇలాంటి జాతరలు నిర్వహించడం వలన భక్తిశ్రద్ధలతో పాటు బంధుత్వాలు స్నేహ సంబంధ మెరుగుపడతాయని తెలిపారు.

# పోగొట్టుకున్న ఫోన్లను బాధితులకు అందజేసిన సీఐ




**జమ్మికుంట, జూన్ 25 (మనం న్యూస్):** బుధవారం ఆకుల సదానందం అనే వ్యక్తి జమ్మికుంట పట్టణంలో పోగొట్టుకున్న తన వన్ ప్లస్ మొబైల్ ఫోన్, కోడిపాక సురేష్ అనే వ్యక్తి జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో తన రెడ్మీ 9 ప్రో మొబైల్ ఫోన్ లను పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ ను సంప్రదించి ఫిర్యాదు చేయగా జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్ వారి మొబైల్ ఫోన్ల ఐఎంఈఏ నంబర్ ద్వారా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా వారి యొక్క మొబైల్ ఫోన్ లని పట్టుకొని బాధితులకి అందజేశారు. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఎవరైనా తన మొబైల్ ఫోన్ లని పోగొట్టుకున్నప్పుడు వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లో అప్లోడ్ చేయించుకోవాలని జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ సుధగాని రామకృష్ణ గౌడ్ సూచించారు. సీఐ రామకృష్ణ గౌడ్ వెంటనే స్పందించి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను పట్టుకొని బాధితులకు అందజేయడంతో సీఐ రామకృష్ణ గౌడ్ కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# మల్యాలలో ఘనంగా రైతు భరోసా సంబరాలు

**మల్యాల, జూన్25( మనం న్యూస్):** మల్యాల మండలం కేంద్రంలోని బుధవారం రోజున అంగడి బజార్ లో కాంగ్రెస్ పార్టీ, మార్కెట్ కమిటీ రైతాంగం ఆధ్వర్యంలో టపాకాయలుపేల్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సరే అయినా సమయంలో రైతులకు భరోసా ఇచ్చినందున రైతు కళ్ళలో ఆనందం చూసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి ధన్యవాదాలు తెలిపారు . గతంలో ఎన్నడు లేని విధంగా రైతుల ఖాతాలో తొమ్మిది రోజుల్లో రూ.9 వేల కోట్ల నగదు రైతు ఖాతాలో వేశారు. తెలంగాణ రైతులకు ఒక ఆత్మ బంధువు గా, ప్రజా నాయకుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరూపించుకున్నారు. అంతేకాకుండా 21 వేల కోట్ల రూపాయలను సుమారు 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసి రైతు పక్షపాతిగా, రైతు పండించిన పంటకు 500 బోనస్ ఇచ్చి రైతు పరికరాల సబ్సిడీ ఇచ్చి, రైతు ప్రభుత్వంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొంగ ఆనందరెడ్డి, దారం ఆదిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి ,శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ అధ్యక్షుడు ముత్యం శంకర్, మండల యూత్ అధ్యక్షుడు శనగరపు తిరుపతి, మండల యూత్ ఉపాధ్యక్షుడు నాగులపేట సంజీవ్, మ్యా క లక్ష్మణ్, నేరెళ్ల సతీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కంచర్ల లక్ష్మణ్ చారి, శ్రీకోటి శ్రీకాంత్, కటకం వినయ్, వెంకటేష్, సదాశివరెడ్డి, కుండబత్తిని అనిల్ కుమార్, సల్మాన్ ఖాన్, పాల్గొన్నారు.



# ముదిమాణిక్యం ఎక్స్ రోడ్డులో ఇసుక ట్రాక్టర్ కారు ఢీ

- గాల్లో కలిసే ప్రాణాలకు త్రుటిలో తప్పిన ప్రమాదం
- ఇసుక సరఫరాలో అత్యుత్సాహం చూపిస్తున్న ట్రాక్టర్ల ఓనర్లు
- మైనర్ లతో డ్రైవింగ్
- పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలంటున్న మండల ప్రజలు



**చిగురుమామిడి, జూన్ 25 (మనం న్యూస్):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని రామంచ మోయతుమ్మెద వాగు రిచ్ నుండి వివిధ గ్రామాలకు తరలిస్తున్న ఇసుక అక్రమమా,సక్రమమా తెలియక మండల ప్రజలు రోడ్డు ఎక్కాలంటే భయాందోళనకు గురవుతున్నారు.అనుభవం లేని డ్రైవర్లు, లైసెన్స్ లేకుండా,చట్టాన్ని అతిక్రమిస్తూ నిబంధనలను తుంగలో తొక్కుతూ మితిమీరిన వేగం ప్రజలకు ప్రాణసంకటంగా మారుతుంది.వేగంగా దూసుకొస్తున్న వాహనాలతో ఎప్పుడు ఏం జరుగుతుందో..? అన్న అభద్రతాభావంతో రోడ్డు ఎక్కాలంటే ప్రజలు,ప్రయాణికులు బిక్కుబిక్కుమంటున్నారు. ఓ పక్క గ్రానైట్ లారీలు, మరో పక్క టిప్పర్లు, అతివేగంతో దూసుకొస్తున్న ఇసుక ట్రాక్టర్లతో ప్రాణాలను హరి చేతిలో పెట్టుకొని వెళ్తున్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం ఎక్స్ రోడ్ వద్ద అతివేగంతో వస్తున్న ఇసుక ట్రాక్టర్ కరీంనగర్ నుండి కోహెడ వెళ్తున్న కారు రెండు అతివేగంతో ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో రెండు వాహనాలు డ్యామేజ్ కాగా, అందులో ప్రయాణిస్తున్న వారికి త్రుటిలో ప్రమాదం తప్పడంతో అటు పోలీసులు ఇటు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.గతంలోనూ వాహనాలు బోల్తా పడిన సంఘటనలతోపాటు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.ఇందిరమ్మ ఇళ్లకు వందలాది ట్రాక్టర్లు ఇసుక రవాణా చేస్తుండడంతో ఏ వాహనం ఎటు వెళ్తుందో తెలియక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇసుక వాహనదారులు చెవిలో ఎయిర్ ఫోన్స్, ఫోన్ బ్లూటూత్,పెట్టుకుని మరీ డ్రైవింగ్ చేస్తున్నాడంతో వెనకాల వచ్చే వాహనాలను పసిగట్టలేకపోతున్నారు. పోలీసులు రెవెన్యూ అధికారులు ఇప్పటికైనా ట్రాక్టర్ యజమాన్యాలకు డ్రైవర్లకు అవగాహన కల్పించి ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే అన్ని చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ప్రయాణికులు పోలీసులను కోరుతున్నారు.

# నషా ముక్త్ భారత్... యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాలు



**రాజన్న సిరిసిల్ల, జున్ 25 ( మనం ప్రతినిధి):** మత్తు పదార్థాల అలవాటుతో భవిష్యత్తు నాశనం....సిరిసిల్ల పోలీస్ తెలంగాణ రాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు యాంటీ నార్కోటిక్ బ్యూరో వింగ్ వారి ఆదేశాల మేరకు 'నషా ముక్త్ భారత్,యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల టౌన్ పి.ఎస్ పరిధిలోని వివిధ స్కూల్ లలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ గారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నషా ముక్త్ భారత్, యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా వివిధ స్కూల్ లలో డ్రగ్స్ మరియు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై వ్యాస రచన, మత్తు పదార్థాల ఱజూౌఙ్చుఱ ఛీట్చరీఙీజఛౌఝుఙ్ఞజ్టీజ్ఙౌ నిర్వహించినారు. కొంతమంది వ్యక్తులు యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూ బానిసలుగా మారుస్తు యువత భవిష్యత్తు నాశనం చేస్తున్నారన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ సూచించారు. చిన్న వయసులోనే అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులు మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటికి దూరంగా ఉంటారన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సందర్భంగా విద్యార్థులు అధికారుల తో కలిసి మాదక ద్రవ్యాలు, గంజాయి వాడకంపై పోస్టర్లను ఆవిష్కరించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కపిల్ విద్యా వారధి స్కాలర్షిప్ కు ఎంపికైన కోరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని




**జమ్మికుంట జూన్ 25 మనం న్యూస్:** జమ్మికుంట మండలంలోని కోరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-25 సంవత్సరా 10వ తరగతి చదివి మండలంలో మొదటి ర్యాంక్ సాధించిన గిరవేన స్పందన ఇటీవల కపిల్ చిట్ ఫండ్ వారి ఆధ్వర్యంలో జరిగిన టాలెంట్ టెస్ట్ రాసి ఉన్నత మార్కులు పొంది 'కపిల్ విద్యా వారధి'కి ఎంపిక అయ్యింది. కపిల్ విద్యా వారధికి ఎన్నిక కావడంతో కపిల్ చిట్ ఫండ్ వారు గిరవేన స్పందన ఎంతవరకు చదివితే అంతవరకు ఏ కోర్సు చదివితే ఆ కోర్సులకు సంబంధించిన ఫీజులను మొత్తం చెల్లిస్తుంది. ఈ సందర్భంగా స్పందనను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిడిదొడ్డి సమ్మయ్య మండల విద్యాధికారి మంతెన హేమలత అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ బండారి రజిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ , తాళ్ళపెల్లి శ్రీనివాస్, గ్రామస్తులు గిరవేన శ్రీనివాస్, కల్లెపెల్లి జంపయ్య పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని స్పందనను అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ హేమలత మాట్లాడుతూ కోరపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల శ్రద్ధ, విద్యార్థుల కృషి వల్ల పదవ తరగతిలో కోరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని అన్నారు. ప్రధానో పాధ్యాయులు సమ్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు స్పందనను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు బాగా చదవాలని అన్నారు. గిరవేన స్పందన మాట్లాడుతూ తన విజయానికి తన తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉపాధ్యాయుల బాధ్యతాయుతమైన బోధనే కారణమని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# 27న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయండి




**జమ్మికుంట, జూన్ 25 మనం న్యూస్:** ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసే విధానాలను ప్రతిఘటిస్తూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోరపల్లిలో కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో తెచ్చిన 25 జీవో నిబంధనలను రద్దు చేయాలని, విద్యా వ్యవస్థను ధ్వంసం చేసే విధానాలను మానుకోవాలని , విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను అరికట్టి ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ విద్యను అభివృద్ధి పరచుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. రాష్ట్రంలో విదేశీ ప్రైవేట్ విశ్వ విద్యాలయాలను అనుమతివ్వకూడదని ప్రాథమిక పాఠశాలల్లో ప్రమాణాలు గల పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టి అందుకు సుశిక్షితులైన ఉపాధ్యాయులను నియమించాలని, విద్యారంగానికి 20 శాతం బడ్జెట్ కేటాయించాలని అన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న 30 వేల పాఠశాలలను అభివృద్ధి చేసి , ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి పథంలో నడపాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో 27 న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు విద్యా పరిరక్షణ కమిటీ భాగస్వామ్య సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ మండల అధ్యక్షుడు వేణుమాధవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎమ్. సమ్మయ్య, పి . రాజయ్య, పి . రాజు , కుమారస్వామి, రవికాంత్ రాజు , పద్మ , విజెందర్ రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా పోలీసుల అవగాహన



**జగిత్యాల జూన్ 25 ( మనం ప్రతినిధి):** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా లో ఉన్న వివిద పోలీస్ స్టేషన్ పరిడీలో ఉన్న వివిధ పాఠశాలల విద్యార్థులకు స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించడం జరిగినది. విద్యార్థుల మధ్య పోటీలు నిర్వహించడం ద్వారా మత్తు పదార్థాల వినియోగంతో కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన పెరుగుతుంది . ఈ యొక్క స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ కాంపిటీషన్ విద్యార్థులు మాదక ద్రవ్యాల వినాశక ప్రభావాలపై ప్రబలంగా తమ ఆలోచనలు పోస్టర్ల రూపంలో, నినాదాల ద్వారా వ్యక్తం చేశారు. అవగాహన కలిగించే శైలి, సృజనాత్మకతకు ప్రాధాన్యతనిస్తూ ఈ పోటీలను నిర్వహించడం జరిగినది. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన ఉత్తమ స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ లను ఆయా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ లు ఎంపిక చేసి జిల్లా కార్యాలయానికి పంపించడం జరుగుతుంది ఎంపికైన ఉత్తమ పోస్టర్లు జిల్లాలో నిర్వహించబోయే ముఖ్య కార్యక్రమంలో ప్రదర్శించబడతాయి అంతే కాకుండా జిల్లా ఎస్పి చేతుల మీ దుగా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుంది అని అన్నారు

## ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయునికి డాక్టరేట్



**జగిత్యాల జూన్ 25 ( మనంన్యూస్):** ప్రభుత్వ ఉన్నత పాఠశాల సారంగాపూర్ లో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న అనంతుల రవీందర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో ఫిజికల్ పెర్ఫార్మెన్స్ ఆఫ్ ఎలైట్ కోకో ప్లేయర్స్ ఇన్ తెలంగాణ పై పరిశోధన చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందినారు అనంతుల రవీందర్ డాక్టరేట్ పొందిన సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అభినందించారు

## అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఎన్నికలు



**కరీంనగర్, జూన్ 25(మనం బ్యూరో):** ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమే కాకుండా ప్రజా సంక్షేమంలో ప్రధాన భూమిక పాత్రపోషిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వివిధ విభాగాల కెప్టెన్స్ , వైస్ కెప్టెన్స్ ఎన్నికల నిర్వహణ ప్రారంభానికి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఎన్నికల నిర్వాహణ ఒక గొప్ప అధ్యాయమని ఎన్నికలను సజావుగా నిర్వహించడానికై ఒక ప్రత్యేక కమీషనను ఏర్పాటు చేయడం జరిగినదని ఆ కమీషన్ ద్వారానే వివిధ ప్రాంతాలలో ఎన్నికల నియమావలిని రూపొందించి ఎటువంటి ఆటంకం లేకుండా ప్రజా స్వామ్య విలువలను పరిరక్షించే విధంగా ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ద్వారానే ప్రజలు వారికి కావల్సిన వసతులను నచ్చిన నాయకుని ఎన్నుకొని సమకూర్చుకుంటారని అమూల్యమైన ఓటును వేస్తారని అన్నారు. పాఠశాలలోని విద్యార్థులను లక్ష్య, తేజస్, ధృవ సరన్ విభాగాలుగా చేయడం జరిగిందనీ ప్రతీ హౌజ్కు బాలికలకు బాలురకు క్యాప్టెన్, వైస్ క్యాప్టెన్ ఎన్నికలను వేరువేరుగా నిర్వహించడం జరుగుతుందన్నారు . విద్యార్థుల్లో ఎన్నికలకు సంబందిచిన విషయాలను తెలియపర్చడానికై వన్నృత్తంగా అవగాహన కల్పించడానికై ఎన్నికల వాతావర్ణం తలపించే విధంగా ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోటీ దారులందరు వారి వారి గుర్తులతో వివిధ తరగతి గదులను నమూనా గుర్తులతో సందర్శించి హామిలిచ్చి ఓట్లను అభ్యర్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఎమర్జెన్సీలో సాగర్ జి తో జైలు జీవితం గడిపిన సోమయ్యకు పరామర్శ



**కరీంనగర్, జూన్ 25(మనం బ్యూరో):** ఎమర్జెన్సీ లో సాగర్ జీ పాటు జైలు కు వెళ్లిన సోమయ్య ని మెహెర్ నగర్ లోని తన నివాసగృహంలో బుదవారం పరామర్శించారు. ఈ సందర్భంగా సాగర్ జి రాసిన 'ఉనికి' అనే పుస్తకాన్ని బహుకరించారు. సాగర్ జీ వెంట బీజేపీ సీనియర్ నాయకులు బాస సత్యనారాయణ రావు, బేతి మహేందర్ రెడ్డి లు ఉన్నారు.

## ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో 35 మంది డ్రైవర్ల ఎంపిక

**కరీంనగర్, జూన్ 25 (మనం బ్యూరో):** కరీంనగర్ రీజియన్ లో ఔట్సోర్సింగ్ పద్ధతిలో వివిధ డిపోలో కాంట్రాక్టు పనులు నిర్వహిస్తున్న ఏజెన్సీల ద్వారా 35 మంది డ్రైవర్లను ఎంపిక చేసినట్లు కరీంనగర్ రీజినల్ మేనేజర్ బి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ విధానంలో ఎంపిక కాబడిన డ్రైవర్లు ఆర్టీసీలో పనిచేయడం వలన గతంలో ఇతర వాహనాలపై పనిచేసేటప్పుడు రాని గుర్తింపు ఇప్పుడు లభిస్తుందని అన్నారు. ప్రయాణికుల భద్రతే ప్రతమావధిగా గల సంస్థలో పనిచేయబోతున్నందున ఉత్తమ క్రమశిక్షణ ,మంచి ఆహారపు అలవాట్లు, సరైన నిద్ర కలిగి యుంటూ మద్యానికి, సెల్ఫోన్ డ్రైవింగ్ దూరంగా ఉండి ప్రయాణికులను సురక్షితంగా వారి వారి గమ్యస్థానాలకు చేరవయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఎస్. భూపతి రెడ్డి ఇన్చార్జి పర్సనల్ ఆఫీసర్ బి. సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి ఘనంగా సత్కరించిన వాసాల రాజు



**చిగురుమామిడి, జూన్ 25 (మనం న్యూస్):** రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో శాతవాహన యూనివర్సిటీ కరీంనగర్ పరిధిలో లా కాలేజ్, హుస్నాబాద్ నియోజకవర్గానికి ఇంజనీరింగ్ కాలేజ్ ని మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాసాల రాజు,వాసాల శ్రీనివాస్,పిల్లి సంపత్,వాసాల భాస్కర్,బండి వెంకటేష్ లు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.అన్నవరం వీరవెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించిన మంత్రిని కలిసి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వాసాల రాజు పటేల్ మాట్లాడుతూ మంజూరైన రెండు కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి అడ్మిషన్ ప్రారంభించాలని కేబినేట్ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దశాబ్దాల కాలంగా అభివృద్ధిలో వెనుకబడిన హుస్నాబాద్ నియోజకవర్గాన్ని పొన్నం ప్రభాకర్ మంత్రిగా చేపట్టినప్పటి నుండి అలుపెరుగని దీక్షతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ అభివృద్ధిలో పోటీ పడుతున్నారని చెప్పారు. గత పది సంవత్సరాలుగా కరీంనగర్ జిల్లాకు ఒక్క విద్యాసంస్థ కూడా మంజూరు కాకపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యా కమిషన్ ఏర్పాటు చేసి విద్యకు ప్రాధాన్యతనిస్తూ విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పాట పాడడం చాలా సంతోషించదగ్గ విషయమని రాజు పటేల్ తెలిపారు. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని రాజు పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజల మన్నలను పొందుతున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పారు. గత ప్రభుత్వం హామీలకే పరిమితమై రాష్ట్ర ప్రజలను వంచి మోసం చేసిందని పేర్కొన్నారు.

## మాజీ జడ్పీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**మేడిపల్లి, జూన్ 25 మనం న్యూస్:** ఉమ్మడి మేడిపల్లి మండలలోని రంగాపుర్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి ఉద్దినేని హరిచరణ్ రావు తండ్రి పరమపదించిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి బిజెపి రాష్ట్ర నాయకులు చేన్నమనేని వికాస్, కోరుట్ల (ఎం,ఎల్,ఏ) కల్వకుంట్ల సంజయ్, మాజీ మార్క్ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, జగిత్యాల జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షులు మోరపెల్లి సత్యనారాయణ, కరీనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ క్యాతం దశరథ రెడ్డి, ఉమ్మడి మేడిపల్లి మండల మాజీ అధ్యక్షులు ముంజ శ్రీనివాస్, మేడిపల్లి మండల నూతన అధ్యక్షులు చిట్యాల సురేష్, బీమారం మండల అధ్యక్షులు నాగం శివకుమార్, దాసరి రఘు, జింక మధు, కట్ట విష్ణు ఆనందరావు, అనిల్ ఆయన వెంట ఉన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

- ఎస్పీ అశోక్‌కుమార్




**కోరుట్ల, జూన్ 25 (మనం న్యూస్):** వార్షిక తనిఖీల్లో భాగంగా కోరుట్ల సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి రికారడ్స్ ను, పరిసరాలను ఎస్పీ అశోక్కుమార్ తనిఖీ చేశారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్ , క్రైం రికార్డు , ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు.సర్కిల్ పరిదిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్, ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, పరిశీలించారు. గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. ఎస్వోపీ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. 5ఎస్ ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని, 5ఎస్ ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు.సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల పరిరక్షణకు ఆయా ఎస్సెల ద్వారా చర్యలు తీసుకోవాలని సురేష్ బాబుకి సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సూచించారు. సర్కిల్ పరిదిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా సి సి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ ప్రతి గ్రామాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కోరుట్ల సర్కిల్ ఆవరణలో ఎస్పీ మొక్క ను నాటారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిఎస్పీ రాములు, డీసీఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోరుట్ల సి .ఐ సురేష్ బాబు ఎస్సైలు శ్రీకాంత్ శ్యామ్ రాజ్,నవీన్, రామచంద్రం, సుప్రియ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## చలో ఇందూరును విజయవంతం చేయాలి

**కోరుట్ల, జూన్ 25 (మనం న్యూస్):** గత పార్లమెంట్ ఎన్నికల్లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి మాటకు కట్టుబడి ఉండి పసుపు బోర్డు ఏర్పాటు చేసి కార్యాలయం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా. రైతులందరూ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరూ చలో ఇందూరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భాజపా నాయకులు పిలుపునిచ్చారు. కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిజామాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, ఓ బి సి రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్, జిల్లా నాయకులు తిరుమల వాసు, సుధ వేణి మహేష్, కస్తూరి లక్ష్మీనారాయణ, తాజా మాజీ కౌన్సిలర్లు మాడవేణి నరేష్, పెండెం గణేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపల్లి సాగర్, ఎర్ర రాజేందర్, బిజెపి సీనియర్ నాయకులు ఇందూరి సత్యం, జక్కుల జగదీశ్వర్, రాచమడుగు శ్రీనివాస్, పోతుగంటి శ్రీనివాస్, శ్రీనివాస్ రావు,పట్టణ ఉపాధ్యక్షులు కంఠం ఉదయ్, ముల్క ఆంజనేయులు, రాష్ట్ర యువమోర్చా కార్యదర్శి సాడిగే మహేష్ , కళల సాయిచంద్ చెట్పల్లి ఓం ప్రకాష్, జక్కుల ప్రవీణ్ ,తాహీర్, గుండేటి సాయి, రాగం శెట్టి సాయి, బూత్ అధ్యక్షులు బిజెపి, బిజెవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.